AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 97 | శుక్రవారం 17, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# అటవీ శాఖ అనుమతులు ఇవ్వండి

## కేంద్రమంత్రులతో వరుస భేటీలు

## అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన



వార్త 4లో

ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమార స్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు.



## ఈడీ ముందుకు కేటీఆర్

ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో ఈడీ విచారణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో రెండు గంటలుగా విచారణ కొనసాగుతున్నది. అంతకు ముందు గచ్చిబౌలిలోని తన నివాసం నుంచి కేటీఆర్ ఈడీ ఆఫీస్‌కు చేరుకున్నారు.

వార్త 2లో



## నాకు సొంతంగా ఇల్లు, కారు లేదు

ఆస్తుల వివరాలు వెల్లడించిన కేజ్రీవాల్

వార్త 2లో



## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

సుప్రీంను ఆశ్రయించిన బిఆర్ఎస్

వార్త 2లో



## విదేశీ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డి

### 19వ తేదీ వరకు పర్యటన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఆరు రోజులపాటు విదేశాల్లోనే ఉండనున్నారు. గురువారం రాత్రి ఢిల్లీ నుంచి బయల్దేరనున్న సీఎం రేవంత్ బృందం.. ముందుగా సింగపూర్‌కు చేరుకుంటుంది.

వార్త 2లో

## అరవింద్‌పై తుమ్మల ఆగ్రహం



**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు ఏర్పాటుపై తెలంగాణ మంత్రిగా ప్రధాని మోదీకి కృతజ్ఞతలు చెబితే అరవింద్‌కు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తన రాజకీయ జీవితంపై అరవింద్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అరవింద్ దిగజారి మాట్లాడుతారని ఊహించలేదని విమర్శించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మంత్రి తుమ్మల పర్యటించారు. బుధవారం రాత్రి అగ్నిప్రమాదంలో దగ్ధమైన పత్తి బస్తాలను పరిశీలించారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్‌లో కరెంట్ షార్ట్ సర్క్యూట్ జరిగిన తర్వాత సిబ్బంది నిర్లక్ష్యం చేయడంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

2



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు.

## నటుడి సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

2

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తి
- తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు

## ముగిసిన కేటీఆర్ ఈడి విచారణ

7 గంటల పాటు విచారించిన అధికారులు

నిధుల మళ్లింపుపైనే అధికారుల దృష్టి



2



2

## ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు

తప్పు చేయలేదు..చేయబోను కూడా
లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్ధమా
మరోమారు విచారణకు పిలిస్తే వస్తా
ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కెటిఆర్

## తెలంగాణ సాకారంలో జైపాల్ పాత్ర కీలకం

### జయంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.



## ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త..

**హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :**



ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పి ంది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర క్యాబి నెట్ ఆమోదం తెలిపింది. ఈరోజు జరిగిన క్యాబి నెట్ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లకు అను కూలంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నా యి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి వస్తాయి. త్వరలో కొత్త కమిషన్ కు చైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు. మరోవైపు, శ్రీహరికోటలోని షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కూడా కేంద్ర క్యాబి నెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్య యంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించను న్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నా రు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది.

## ఈడీ ముందుకు కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా–ఈ కారు రేసు వ్యవహారంలో ఈడీ విచారణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో రెండు గంటలుగా విచారణ కొనసాగుతున్నది. అంతకుముందు గచ్చిబౌలిలోని తన నివాసం నుంచి కేటీఆర్ ఈడీ ఆఫీస్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా బషీర్‌బాగ్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకున్నది. కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయం వద్దకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. జై తెలలంగాణ నినాదాలు చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని అక్కడి నుంచి వెనక్కి పంపించారు. ఈ క్రమంలో పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. దీంతో మన్నె క్రిశాంత్, పల్లె రవికుమార్ సహా పలువురు నేతలు, కార్యకర్తలు పోలీసు వాహనాల్లో ఎక్కించి అక్కడి నుంచి స్టేషన్లకు తరలించారు. సుమారు వంద మంది కార్యకర్తలు ఈడీ కార్యాలయం నుంచి వివిధ పీఎస్‌లకు తీసుకెళ్లారు. కాగా, కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయం వద్ద ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఈడీ ఆఫీసు ముందు ఉన్న రోడ్డుపై వాహనాలను అనుమతించడం లేదు. గన్‌పార్క్ వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను మరో మార్గంలోకి మళ్లిస్తున్నారు. కేవలం ఆయ్‌కార్ భవన్ మీదుగా వచ్చే వాహనాలను మాత్రమే పోలీసులు అనుమతి ఇస్తున్నారు.

## నాకు సొంతంగా ఇల్లు, కారు లేదు

### ఆస్తుల వివరాలు వెల్లడించిన కేజ్రీవాల్

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూ ఢిల్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన ఆస్తుల వివరాలను వెల్లడించారు. తనకు సొంతంగా ఇల్లు, కారు లేదని కేజ్రీ ప్రకటించారు. తాను 14 క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నట్లు వెల్లడించారు. తనకు మొత్తం రూ.1.73 కోట్ల ఆస్తులు ఉన్నట్లు అఫిడవిట్‌లో కేజ్రీవాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం తన చేతిలో రూ.40,000 నగదు, తన భార్య సునీత కేజ్రీవాల్ చేతిలో రూ.32,000 నగదు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా తన భార్య సునీత మొత్తం ఆస్తుల విలువ రూ.2.5 కోట్లుగా పేర్కొన్నారు. అందులో రూ.25 లక్షల విలువైన 320 గ్రాముల బంగారంతోపాటు రూ.92 వేల విలువైన కేజీ వెంటి ఉన్నట్లు వెల్లడించారు. ఇక సునీతకు గురుగ్రామ్‌లో ఇల్లు, ఒక మారుతి సుజుకి బెలెనో (2017 మోడల్) కారు ఉన్నట్లు తెలిపారు. దంపతులిద్దరి ఆస్తుల విలవ రూ.4.23 కోట్లుగా ప్రకటించారు.

## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

### సుప్రీంను ఆశ్రయించిన బిఆర్ఎస్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కెటిఆర్ విసయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.

## డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

### డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా

### 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్

### 2040 నాటికి చంద్రమండలానికి మనుషులపై పంపాలని యోచన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళ్తున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

## విదేశీ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డి

### 19వ తేదీ వరకు పర్యటన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విదేశీ పర్యటనకు వెళున్నారు. ఆరు రోజులపాటు విదేశాల్లోనే ఉండనున్నారు. గురువారం రాత్రి ఢిల్లీ నుంచి బయల్దేరనున్న సీఎం రేవంత్ బృందం.. ముందుగా సింగపూర్‌కు చేరుకుంటుంది. మూడు రోజులపాటు అక్కడే ఉండనున్నారు. అనంతరం దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటారు. ఈ పర్యటనలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఉంటారు. గురువారం రాత్రి 10 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరనున్న ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్‌కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్‌లో రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్ కు చేరుకుంటుంది. 20 నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటేడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతుంది.

## నటుడి సైఫ్ అలీఖాన్‌పై దాడి

### కత్తితో పొడిచిన దుండగుడు

### అనుమానాస్పద వ్యక్తి తచ్చాడుతుండగా అడ్డుకున్న సైఫ్

### తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి

### హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

### ప్రాణాపాయం లేదని ప్రకటించిన వైద్యులు

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ) లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో 'మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు సమయమనం పాటించాలి' అని కరీనా కపూర్ తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారని కరీనా కపూర్ బృందం ధృవీకరించింది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారని, ఆయన అభిమానుల ప్రార్థనలు ఫలించాయని, ఆపరేషన్ చేసిన వైద్య బృందానికి ధన్యవాదాలని తెలిపారు.

## ముగిసిన కేటీఆర్ ఈడి విచారణ

### 7 గంటల పాటు విచారించిన అధికారులు

### నిధుల మళ్లింపుపైనే అధికారుల దృష్టి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా–ఈ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణ ముగిసింది. దాదాపు 7 గంటల పాటు అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించారు. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీసినట్టు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు. ఫార్ములా–ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో భారాస కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు. ఉదయం 10.40 గంటల నుంచి ఈడీ అధికారులు కేటీఆర్‌ను విచారించారు. ఈ నేపథ్యంలో ఈడీ కార్యాలయానికి భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో పలువురు భారాస నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈడీ ఆఫీసు వైపు వచ్చే వాహనాలను పోలీసులు దారి మళ్లించారు. కార్యాలయం నుంచి వెళ్లిపోవాలని భారాస కార్యకర్తలకు సూచించారు.

## ఎసిబి అడిగిన ప్రశ్నలనే తిప్పి తిప్పి అడిగారు

### తప్పు చేయలేదు..చేయబోను కూడా

### లై డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ రెడ్డి సిద్దమా

### మరోమారు విచారణకు పిలిస్తే వస్తా

### ఇడి ఇచారణ అనంతరం మీడియాతో కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ–రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చువుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

## గోపన్ స్వామి సజీవ సమాధి

### కోర్టు ఉత్తర్వులతో శవం బయటకు తీసిని పోలీసులు

**తిరువనంతపురం, అక్షిత ప్రతినిధి :**

కేరళ రాజధాని తిరువనంతపురంలో గోపన్ స్వామి అనే వ్యక్తి జీవ సమాధి అంశం వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఆ సమాధిని తవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడంతో పోలీసులు సమాధిని తవ్వి ఆయన మృతదేహాన్ని వెలికితీశారు. సమాధి వద్దకు ఉదయం 7 గంటల సమయంలో చేరుకున్నామని.. దానిని తవ్వడాన్ని కుటుంబసభ్యులు తీవ్రంగా వ్యతిరేకించడంతో భారీ భద్రత నడుమ కాంక్రీటుతో నిర్మించిన గోపన్ స్వామి సమాధిని తవ్వామని పోలీసులు పేర్కొన్నారు. లోపల ఆయన మృతదేహం ధ్యాన స్థితిలో ఉందని.. ఛాతి వరకు పూజా సామగ్రి నింపి ఉందని తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం తిరువనంతపురంలోని మెడికల్ కాలేజీకి తరలించినట్లు పేర్కొన్నారు. గోపన్ స్వామి అలియాస్ మణ్యన్ జీవ సమాధి అయ్యారని కొన్నిరోజుల క్రితం ఆయన కుటుంబీకులు పోస్టర్లు ప్రచురించారు. బంధువులు, స్థానికులకు తెలియకుండా అతన్ని నెయ్యటింకరలోని ఓ దేవాలయం సమీపంలో పూడ్చిపెట్టడంతో ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎవరూ చూడకుండా తనను సమాధి చేయాలని గోపన్ చెప్పినట్లు ఆయన కుమారులు సనందన్, రాజేశన్ పేర్కొన్నారు. ఈవిషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో.. సబ్ కలెక్టర్ ఆల్ఫ్రెడ్ ఓవీ తన సిబ్బందితో వెళ్లి సమాధిని తవ్వాలని ఆదేశించారు. ఈ చర్యను గోపన్ స్వామి భార్య, కుమారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులు న్యాయపరంగా ముందుకెళ్లారు. సమాధిని తవ్వాలని హైకోర్టు ఆదేశించడంతో మరోసారి ఆ ప్రాంతంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ ఘటనపై విచారణ జరిపిన హైకోర్టు సమాధిని తవ్వి తీరాల్సిందేనని ఆదేశించింది.

# ఆదానీ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే సిపిఎం రాష్ట్ర వ్యాప్త పోరాటం చేస్తుంది





## ప్రజలకు హాని కలిగించే సిమెంటు కాలుష్య పరిశ్రమను ఉపేక్షించేది లేదు

## రాష్ట్ర ముఖ్యమంత్రి సిమెంట్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

## సీపీఎం ఆధ్వర్యంలో సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన తమ్మినేని



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఆదాని అంబూజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని ఆదాని యాజమాన్యం తట్టా, బుట్టా సదురుకొని వెళ్లాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటలో ఆదాని సంస్థ ఏర్పాటు చేయతలపెట్టే అంబూజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని స్థానిక మండల నాయకత్వంతో కలసి భారీ బైక్ ర్యాలీగా వెళ్లి పరిశీలన చేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశాన్ని దోచుకు తింటున్న ఆదాని సంస్థ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజల జీవన వ్యవస్థ అస్థవ్యస్తంగా మారుతుందన్నారు. ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని వ్యతిరేకించారు నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ రద్దు చేయడంలో ప్రభుత్వం ఎందుకు చోద్యం చేస్తుందో ప్రజల ముందు తెలపాలి. ప్రజా పాలనలో ప్రజల అభిప్రాయాలకు విలువ లేదా అని ప్రశ్నించారు. పరిశ్రమ ఏర్పాటు చేస్తే రైతులు, వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రజలకు హాని చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తే సిపిఎం సహించదని. ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని రామన్నపేటను మరో లగచర్లగా మార్చొద్దని అన్నారు. అనంతరం సిపిఎం కార్యకర్తలతో కలసి పరిశ్రమను వ్యతిరేకిస్తూ బారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు,జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్,రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహా,పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జలల పెంటయ్య సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, జంపాల అండాలు,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, బావండ్లపల్లి బాలరాజు,గాదె నరేందర్, నీల ఐలయ్య, పులి బిక్షం, ఆమనగంటి నాగేష్, తొలుపునూరి పాల్గొన్నారు.

# శాలిగౌరారంలో ముగిసిన జిల్లా స్థాయి వాలీబాల్, క్యారం క్రీడా పోటీలు



**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం మండల కేంద్రంలోని జడ్పి స్కూల్ లో నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్, క్యారం క్రీడా పోటీలు గురువారం సాయంత్రం ముగిసాయి. వాలీబాల్ లో చిత్తలూరు గ్రామ జట్టుకు ప్రథమ బహుమతి ని మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కల్లూరి నాగరాజు ప్రకటించిన 10 వేల నూటా పదహారు రూపాయల నగదును, షీల్డ్ ను అతని కుమారుడు కల్లూరి మణికంఠ అందజేశారు.రెండవ బహుమతి చిట్యాల, మూడవ బహుమతి అడ్లూర్,నాల్గవ బహుమతి శాలిగౌరారం జట్టులు,క్యారంలో మొదటి బహుమతి అడ్లూర్, ద్వితీయా బహుమతి శాలిగౌరారం గెలుచుకున్నాయి.ఈ బహుమతుల ప్రధాన కార్యక్రమం లో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కల్లూరి లింగయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, సుంచు ముత్యాలు,నేతాజీ యూత్ క్లబ్ ప్రతినిధులు బండారు మహేష్, నిమ్మల శంకర్, చిత్తలూరి రవి, కర్నాటి శంకర్, బండారు ధనుంజయ్య, చిత్తలూరి సాయి భార్గవ్, బండారు భరత్ పాల్గొన్నారు.

# నూతన మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీలు త్వరలో వేస్తాం..డివిజన్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్.



**మాదాపూర్ అక్షిత ప్రతినిధి..**

పాత కాంగ్రెస్ పార్టీ కమిటీలు రద్దు అయిన కారణంగా నూతనంగా పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పని చేసి క్రియాశీలక పాత్ర పోషించే వారిని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియామకం చేస్తామని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ పత్రికముఖంగా తెలియజేశారు. రాబోయే బల్దియా ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ సమన్వయం తో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు.

# వ్యాసరచన పోటీల్లో మొదటి బహుమతి సాధించిన నిఖిత



**వరంగల్,అక్షిత బ్యూరో:**

కేంద్ర యువజన క్రీడలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ వరంగల్ వారి సహకారంతో సికేఎం ఆర్ట్స్ అండ్ సైన్స్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాసరచన వకృత్వ పోటీలలో విజయం సాధించిన బీఎస్సీ లైఫ్ సైన్స్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని పాలడుగుల నికిత కు మొదటి బహుమతి,ద్వితీయ,తృతీయ,విభాగాల్లో దిశా,పావని ,శ్రీచరన్, చందు,అనిల్, లు బహుమతులు సాధించినట్లు అలాగే వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి నికిత సాధించినట్లు నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ తెలిపారు.వీరికి మెమెంటో, సర్టిఫికెట్ ప్రధానం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటుగా సామాజిక అంశాల పట్ల బాధ్యత కలిగి సమాజ చైతన్యానికి సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యల పరిష్కారం కొరకు సంపూర్ణ చైతన్యం కలిగి ఉండాలని వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు ఈ రకమైన వ్యాసరచన వకృత్వ సామాజిక అంశాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు మొదటి బహుమతి సాధించిన విద్యార్థినిని నిఖిత ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశిధర్ రావు వైస్ ప్రిన్సిపల్ ధర్మారెడ్డి ఎన్సిసి అధికారి కెప్టెన్ పి,సతీష్,లైబ్రేరియన్ అనిల్ కుమార్, తదితరులు అభినందించారు.

# పేద రోగులకు మానవీయ కోణం లో సేవలు అందించాలి

### ఎంజిఎం సూపరింటెండెంట్ డా,కిషోర్ కుమార్

వరంగల్, అక్షిత బ్యూరో:
తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం సహా అధ్యక్షులు దాస్య నాయక్ అధ్వర్యంలో ఎంజీఎం సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సూపరిండెంట్ మాట్లాడుతూ ఆసుపత్రిలో నాలుగవ తరగతి ఉద్యోగులు చేస్తున్న సేవల వలన రోగులకు సకాలంలో వైద్య సేవలు పొందుతున్నారన్నారు. అదేవిదంగా నాలుగవ తరగతి ఉద్యోగులు ఎంజీఎం కు వచ్చే పేద ప్రజలకు మానవియ కోణంలో సహాయం చేయాలన్నారు. ఎల్ దాస్య నాయక్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సూపరిం డెంట్ కృషి చేయాలని కోరారు. కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గజ్జెల.రాంకిషన్, ఇస్మాయిల్,సాంబయ్య , భానుప్రకాష్, మల్లేశం, వేణుగోపాల్ ,సదానందం, తదితరులు పాల్గోన్నారు



# అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**-100 కోట్లతో ఖమ్మం మార్కెట్ ఆధునీకరణ ప్రణాళికలు**

**-మద్దులపల్లి మార్కెట్ నిర్మాణంతో ఖమ్మం మార్కెట్ పై ఒత్తిడి తగ్గుదల**

**-అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్ సీపీ లతో కలిసి సందర్శించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మార్కెట్ లో అగ్ని ప్రమాదాలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ఖమ్మం పత్తి మార్కెట్ యార్డులో బుధవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో రాత్రి జరిగిన సంఘటన దురదృష్టకరమని దీనికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని ప్రస్తుతం పోలీసుల విచారణలో ఉందని అన్నారు.ప్రమాదంలో పత్తి బేల్లు తగలబడుతున్నాయని తెలిసిన వెంటనే నష్ట నివారణ చర్యలకు ఆదేశించామని 10 నిమిషాలలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల ప్రమాద విస్తృతి తగ్గిందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాల నివారణకు ప్రమాదం ఎందుకు జరిగిందో కారణాలు తెలుసుకోవాల్సి ఉందని మార్కెట్ లో ఉన్న భద్రత ఏర్పాట్లు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సరైన నివేదికను ప్రభుత్వానికి అందించాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 100 కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు ప్రారంభిస్తామని త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. మార్కెట్ కు చుట్టూ ఉండే రోడ్లు విశాలంగా ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఉండాలని మన మార్కెట్ పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా ఉండాలని అన్నారు.హైదరాబాద్ లో వెయ్యి కోట్లు గాని రెండు వేల కోట్లు గాని ఖర్చు పెట్టి మెగా మార్కెట్ అభివృద్ధికి ప్రభుత్వం ఆలోచిస్తుందని విమానాశ్రయం దగ్గరలో ఔటర్ రింగ్ రోడ్డు రీజినల్ రింగ్ రోడ్ మధ్యలో 400 ఎకరాలలో ఈ మార్కెట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. వరంగల్ నిజామాబాద్ ఖమ్మం వంటి పెద్ద పెద్ద మార్కెట్ లు అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని రైతులకు వ్యాపారులకు సౌకర్యంగా ఉండే విధంగా ఎవరు నష్టపోకుండా ఉండే విధంగా కొత్త మార్కెట్ నిర్మాణం ఉంటుందని అన్నారు. నూతన మార్కెట్ అందుబాటులోకి వచ్చేలోగా మిర్చి పంటను పత్తి మార్కెట్లో కూడా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. గతంలో సిద్దారెడ్డి కళాశాల ఉండే ప్రదేశంలో పత్తి మార్కెట్ పక్కన కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రస్తుతం ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం ఇక్కడ మిర్చి ఘాటు అధికంగా అయినందున మద్దులపల్లిలో కొత్త మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఖమ్మం ప్రజలకు, రైతులకు వ్యాపారులకు అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అగ్ని ప్రమాదానికి గల కారణాలను కనిపెట్టి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.మార్కెట్ నిర్మాణం కలెక్టర్ నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాకాలంలోపు మార్కెట్ కు స్వరూపం రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజ జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్ ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు రైతులు ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ నగర్ కాలనీలో కైట్ ఫెస్టివల్ సంబరాలలో భేరి రామచందర్ యాదవ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కైట్ ఫెస్టివల్ ( పతంగుల పండుగ) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ సంక్రాంతి మరియు పతంగుల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. యువత క్రీడారంగాల్లో మరియు అదేవిధంగా పండగ సంబరాలలో మంచి స్ఫూర్తి తో ముందుకెళ్లాలని అన్నారు. మరి ముఖ్యంగా ఈ చైనామాంజా దారం వల్ల చాలా మందికి గాయాలు అవుతున్నాయి, కొంతమంది ప్రాణాలు కూడా పోతున్నాయి కాబట్టి మనము మాంజా దారాలు మానివేయాలి సహజమైన మన పండుగలని ఆనందంగా గడుపుకోవాలి అని అన్నారు.అందరూ ఆనందంగా ఉండాలి ఎవరికి ఆపద కలగకూడదు ఈ ఆటల వల్ల అని యువతకు జాగరుకతను తెలియజేశారు. నేతాజీ నగర్ యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, లవణాచారి, అశోక్, కృష్ణ, సుమన్, చారి, రఘు, సుబ్రహ్మణ్యం, శశాంత్, ప్రశాంత్, మరియు యూత్ సభ్యులు సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహించారు అందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేటి నుండి పోలీస్ క్రీడలు ప్రారంభం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ వార్షిక గేమ్స్ స్పోర్ట్స్ మీట్ శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఓ ప్రకటన తెలియజేసారు.శు క్రవారం నుండి మూడు రోజుల పాటు జరిగే ఈ పోలీస్ క్రీడల్లో సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్ తోపాటు, పోలీస్ అనుబంధ విభాగాలు, ఆర్మూడ్ రిజర్వ్ విభాగాలకు పోలీస్ క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని. ఈ పోటీల్లో విజేతలు నిలిచిన పోలీస్ క్రీడాకారులకు క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడంతో పాటు వచ్చే నెలలో కరీంనగర్ లో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడ పోటీల్లో పాల్గొంటారు. ఈ క్రీడా పోటీలను



అత్యధిక సంఖ్యలో ప్రజలు తిలకించి పోలీస్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# పెట్టుబడిదారీ వ్యవస్థలో వేతన రహిత శ్రమ

## సంపాదకీయం...

**ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తిలో ఇమిడి ఉండే వేతన, వేతన రహిత శ్రమ పెట్టుబడి సంచయానికి దోహదం చేస్తుంది. సరుకులు, సేవల ఉత్పత్తికి అవసరమైన శ్రామికశక్తి ఒనగూడడానికి సామాజిక పునరుత్పత్తి సంవిధానం తోడ్పాటు ఇస్తుంది.భారీ ఎత్తున జరిగే సరుకుల ఉత్పత్తిని పెట్టుబడిదారీ వ్యవస్థగా నిర్వచిస్తుంటారు. శ్రామికశక్తిని సరుకుగా మార్చడం పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం. ఈ క్రమంలో సమాజంలోని శ్రామికులు నిస్సహాయంగా తయారయ్యే పరిస్థితులను నిరంతరాయంగా సృష్టిస్తూ ఉంటుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకున్నందుకు బదులుగా జీతం స్వీకరిస్తారు. కాబట్టి ఇది చెల్లుకు చెల్లు అన్న రీతిలో ఎంత మాత్రం నిర్బంధపూరితం కాని సర్వసాధారణ అంశంగా పైకి కనబడుతుంది.పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు ఎవరి ఆధీనంలో ఉంటాయో ఆ యాజమానులకు అదనపు విలువ గడించి పెట్టేలా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తారు.**




యజమానులు లాభాలు, సంపదా పోగేసుకుంటూ ఉంటే కార్మికులు మాత్రం నానాటికీ పేదరికంలోకి జారిపోతూ ఉంటారు. ఉత్పత్తి సాధనాల మీద కార్మికులను హక్కులు లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆదిమ పెట్టుబడి సంచయం ద్వారా అంటే నిర్బంధపూరిత విధానాల ద్వారా శ్రామికులను నిస్సహాయంగా మార్చడం అనేది ఇంకో పద్ధతి. ఇందులో ప్రత్యక్ష ఉత్పత్తిదారుడిని బలవంతంగా ఉత్పత్తి సాధనాల నుండి వేరు చేసి, ఈ ఉత్పత్తి సాధనాలను పెట్టుబడిగా మలిచి కార్మికులకు తమ శ్రమశక్తిని అమ్ముకోవడం మినహా మరో గత్యంతరం లేని పరిస్థితి సృష్టిస్తారు. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామికీకరణ ప్రధాన ధోరణిగా కొనసాగుతుంది. అంటే కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకుని బదులుగా జీతాలు అందుకుంటారు.¯ ఎట్టుబడిదారీ వ్యవస్థ ముదిరాక శ్రామికీరణ మూలంగానే కార్మికులు నిస్సహాయులుగా మారతారని అనుకోనక్కరలేదు. ఎందుకంటే పెట్టుబడి ప్రత్యక్షంగా కార్మికులను పనిలో పెట్టుకోదు. అయితే పెట్టుబడి సంచయం జరిగే క్రమంలో శ్రమశక్తిని కల్పించడానికి కూడా శ్రమ చెయ్యాల్సి ఉంటుంది. ఈ శ్రమ వేతన రహిత శ్రమ కాబట్టి దీనికి పెద్దగా గుర్తింపు ఉండదు. వంట చెయ్యడం, పిల్లలను సాకడం, ఇంట్లో ముసలివాళ్ళకు సేవ చెయ్యడం, కుటుంబంలో సభ్యులందరి మంచి చెడ్డలు చూసుకోవడం ఇవన్నీ ప్రతి ఇంట్లో ఆడవాళ్ళు చేసే పైసా ప్రతిఫలం లేని చాకిరేయే. ఇది ఇంటి పని అని సరిపెడుతున్నారు.

కానీ ఇది వేతన రహిత శ్రమ అని వర్ధమాన దేశీల్లో నే కాదు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ గుర్తిస్తున్నారు. దీనికి అనేక కా రణాలు ఉన్నాయి. 'కుటుంబ ఆదాయం' అనేది విచ్ఛిన్నం కావడం, సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, మానవ శ్రమకు బదులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో అటు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ, ఇటు వర్ధమాన దేశాల్లోనూ వివిధ తరగతుల్లో వేర్వేరు కారణాల రీత్యా వేతన రహిత శ్రమ పెరుగుతూ వస్తున్నది.

### ఉత్పత్తి, చలామణి వ్యయాల తగ్గింపు

పెట్టుబడి సంచయానికి ఉత్పత్తి, వినియోగం ఈ రెండూ కీలక అవసరాలే. పెట్టుబడిదారులు ముడిసరుకులు, యంత్రాలు, కార్మికుల శ్రమను కొనుగోలు చేయడానికి పెట్టుబడి పెడతారు. ఉత్పత్తి అయ్యే క్రమంలో అదనపు విలువ ద్వారా పెట్టుబడిదారులకు లాభాలు ఒనగూరుతాయి. అయితే ఈ లాభం పెట్టుబడిదారుడి సొంతం కావాలంటే ఉత్పత్తి అయిన సరుకు మార్కెట్‌లో అమ్ముడుపోవాలి. ఇది జరగాలంటే వాణిజ్య పెట్టుబడి అంటే వాణిజ్యపు ప్రకటనలు, సరుకులు, అమ్మే వ్యాపారులు అవసరం. ఉత్పత్తి అయిన సరుకులు మార్కెట్‌లో అమ్ముడయ్యేందుకు వీలుగా పెట్టుబడిదారుడు వాణిజ్య అవసరాల కోసం అదనపు విలువలో కొంత భాగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియలో శ్రమశక్తి ఇమిడిపోయింది. పెట్టుబడిదారుడు అదనపు విలువను లాభంగా మార్చుకోవడంలో నష్టాన్ని నివారించుకోవడానికి గాను వేతన శ్రమకు బదులు వేతన రహిత శ్రమను వినియోగించుంటారు.కుటుంబ వేతనం విచ్ఛిన్నం కావడంతో ఒక్క జీతంతో కుటుంబ పోషణ గడిచే పరిస్థితి ఉండదు. పూట గడవడం కోసం ఇంట్లో ఆడవాళ్లు కూడా పని వెతుక్కోవాల్సి వస్తుంది. లేదా ఇంట్లో మగ మనిషి పని కోసం పరాయి ఊళ్లోకి వలస వెళితే, మహిళలు ఇంటిపట్టునే ఉండి కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ వేతనరహిత శ్రమ చేయాల్సి వస్తుంది. పట్టణ ప్రాంతాల్లో కూడా వినియోగక్రమంలో కొనుగోలుదారులు వేతనరహిత శ్రమను అందించడం గణనీయంగా పెరిగింది. తద్వారా పెట్టుబడిదారు వాణిజ్య పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుంటాడు.బట్టల షాపుల్లో, డిపార్ట్‌మెంట్ స్టోర్లలో ఇతరేతర షోరూముల్లో సేల్స్ సిబ్బందిని గణనీయంగా తగ్గించివేశారు. వెండింగ్ మిషన్లు, టెల్లర్ కౌంటర్లు ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు సెల్ఫ్ సర్వీస్ అలవర్చడం ద్వారా రిటైల్ ఖర్చులు తగ్గించుకుంటున్నారు. అంటే వేతన రహిత శ్రమను ప్రజాక్షేత్రంలో కూడా విస్తృతపరిచి అమ్మకాల వ్యయాన్ని తగ్గించుకుంటున్నారు. వాస్తవం ఏమిటంటే వివిధ రూపాల్లో వేతనరహిత శ్రమను పెంపొందిస్తున్నా తద్వారా ప్రత్యక్షంగా లాభాలను ఉత్పత్తి చేయలేరు. వేతన కార్మికుల నుండి ఎంత ఎక్కువగా శ్రమ దోపిడి చేస్తే అంత ఎక్కువ అదనపు విలువను పిండుకుంటుంది పెట్టుబడి. అయితే వివిధ రూపాల్లోని వేతన రహిత శ్రమశమ శక్తిని మరింత చౌకగా మారుస్తుంది. అలాగే పంపిణీ వ్యయాన్ని తగ్గించి మరింత అదనపు విలువ పిండుకోవడానికి వీలవుతుంది.వేతన కార్మికుల సంఖ్యను తగ్గించే, వేతనరహిత శ్రమను అందించే మిషన్లు ప్రవేశపెట్టడం ద్వారా తగ్గించుకుంటూ పోవడంద్వారా నిరుద్యోగం ప్రబలడానికి, కార్మికుల ఉమ్మడి బేరసారాల శక్తి తగ్గిపోవడానికి దారితీస్తుంది. కాబట్టి వేర్వేరు పరిస్థితులలో వేతనశ్రమ, వేతన రహిత శ్రమ మధ్య ఉన్న చలన సూత్రాలను పెట్టుబడి సంచయ స్వభావం నిర్ణయిస్తుంది. లాభాల హెచ్చింపుకు దోహదం చేస్తుంది. వర్ధమాన దేశాల్లోని స్వయం ఉపాధి కార్మికులు చౌక మార్కెట్లలో అమ్ముడుపోయే సరుకులు, సేవలు ఉత్పత్తి చెయ్యడం ద్వారా శ్రామికశక్తి పునరుత్పాదకతకు అవసరమయ్యే వ్యయాన్ని కట్టడి చేసేందుకు చూస్తారు. అలాగే సంఘటిత రంగంలో కాంట్రాక్టీకరణ ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చు. తద్వారా ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తి రంగాల రెండింటికీ వేతనేతర శ్రమ తోడ్పాటు ఇస్తుంది.

### వివిధ వర్గాలపై వేర్వేరు ప్రభావాలు

వేతన శ్రమ, వేతనేతర శ్రమలు ప్రధాన వేతన ఆదాయానికి ఎలా తోడ్పడతాయనేది ఆ యా వర్గాల వారీగా, వేర్వేరుగా ఉంటుంది. శ్రామిక కుటుంబాలలో కుటుంబ వేతనం మీద అంటే ఒక వేతనం మీద ఆధారపడి కుటుంబ పోషణ గడిచే పరిస్థితి లేదు. నిజ వేతనాలు స్థంభించిపోవడమో, దిగజారి పోవడం మూలంగానో కుటుంబ పోషణ కోసం మహిళలు కూడా శ్రామిక శక్తిలో భాగస్వామ్యం కావడం నానాటికీ పెరుగుతూ వస్తుంది.

# ముంబై సురక్షితం కాదనడం సరికాదు

## సైఫ్ ఘటనలో విమర్శలపై సిఎం ఫడ్నవీస్

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

బాలీవుడ్ నటుడు.. సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన క్రమంలో వస్తున్న విమర్శలపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా స్పందించారు. ముంబై సేఫ్ కాదంటూ చేస్తున్న విమర్శలను తోసిపుచ్చారు. ఇలాంటి వ్యాఖ్యలతో గందరోగళాన్ని సృష్టించవద్దని సిఎం అన్నారు. సైఫ్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. గాయలతో ఉన్న సైఫ్‌కి వైద్యులు సర్జరీ చేయగా.. విజయవంతగా పూర్తయినట్లు తెలిసింది. దీంతో సైఫ్ ప్రమాదం నుంచి బయటపడినట్లు ఆసుపత్రి సిబ్బంది వెల్లడించింది. అయితే సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన అనంతరం ముంబై సురక్షితం కాదనే ట్రెండ్ మొదలైంది. ఇప్పటికే ముంబైలో మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని కాల్చి చంపిన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అనంతరం కండల వీరుడు సల్మాన్ ఖాన్ చంపేస్తామంటూ వార్నింగ్ ఇచ్చింది. ఇప్పుడు తాజాగా సైఫ్ అలీఖాన్‌పై కూడా దాడి జరగడంతో సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి అని అటు సినీ ప్రముఖులతో పాటు కొందరు ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తాజాగా స్పందించారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి జరగడం ఆందోళన కలిగించే విషయమే కానీ ఈ విషయం వలన ముంబైని సురక్షితం కాదని అనడం తప్పు. దేశంలోని అన్ని మెగాసిటీల్లో కెల్లా ముంబయి సురక్షితమైనది. అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయనేది వాస్తవమే. వీటిని నిరోధించడానికి అలాగే భద్రతా చర్యలను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ముంబై పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా దాడి చేసిన వ్యక్తిని గుర్తించారు, దర్యాప్తు కొనసాగుతోంది! అంటూ ఫడణవీస్ చెప్పుకోచ్చారు.

# ఇక్కడ ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పాలి: వేముల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణను ఉద్ధరించాడట.. ఇక ఇప్పుడు ఢిల్లీని ఉద్ధరిస్తడంట.. దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గప్పాలు కొట్టారని మాజీమంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు.. తెలంగాణ ప్రజలను మోసం చేసింది చాలక.. ఇప్పుడు ఢిల్లీ ప్రజలను మోసం చేసేందుకు రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క గ్యారెంటీని కూడా సంపూర్ణంగా అమలు చేయని రేవంత్ రెడ్డి.. ఢిల్లీ వేదికగా మాట్లాడుతూ.. అన్ని గ్యారెంటీలను అమలు చేశామంటూ మోసపూరిత మాటలు మాట్లాడారని మండిపడ్డారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. అంతే కాదు.. ఢిల్లీ ప్రభుత్వాన్ని నడపడానికి తెలంగాణ నుండి మద్దతు ఇస్తామని చెప్పారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే తెలంగాణ నుండి ఏ సహాయం కావాలన్నా చేస్తామని రేవంత్ పేర్కొన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే హామీలు అమలు చేయించే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి ఉచిత హామీ ఇచ్చారు. ఇక్కడ ఆరు గ్యారెంటీలను ఎకకడ అమలు చేశారో చెప్పాలని వేముల డిమాండ్ చేశారు.

# అటవీ శాఖ అనుమతులు ఇవ్వండి

## కేంద్రమంత్రులతో వరుస భేటీలు

## అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**



ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు.



దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్దిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.





www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా సితాన్షు కోటక్!?

## టీమిండియా వరుస వైఫల్యాలపై బీసీసీఐ మార్పులు?

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా దేశవాళీ దిగ్గజం, భారత్-ఏ హెడ్ కోచ్ సితాన్షు కోటక్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. టీమిండియా వరుస పరాజయాల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) బ్యాటింగ్ కోచ్‌ను నియమించాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది. బ్యాటింగ్‌కు స్పెషలిస్ట్ కోచ్‌ను నియమిస్తేనే టీమిండియా వరుస వైఫల్యాలకు బ్రేక్ పడుతుందనే ఆలోచనలో బోర్డు ఉన్నట్లు సమాచారం. దేశవాళీ క్రికెట్ దిగ్గజమైన సితాన్షు కోటక్ పేరును ఖరారు చేసినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియాపేర్కొంది. సితాన్షు కోటక్ గతంలో టీమిండియాకు తాత్కాలిక హెడ్ కోచ్‌గా వ్యవహరించారు. జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యంలోని భారత జట్టు టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లగా.. ఆ సమయంలో సితాన్షు కోటక్ తాత్కలిక హెడ్ కోచ్‌గా పనిచేశారు. గతేడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత్-ఏ జట్టుకు హెడ్ కోచ్‌గా పనిచేశారు. 1992-93 వరకు సౌరాష్ట్ర తరపున దేశవాళీ క్రికెట్ ఆడిన 53 ఏళ్ల సితాన్షు.. 130 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 8061 పరుగులు చేశాడు. ఇందులో 15 శతకాలు, 55 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని బ్యాటింగ్ యావరేజ్ 41.76 ఉండటం విశేషం. సౌరాష్ట్ర జట్టుకు సారథిగా వ్యవహరించిన సితాన్షు కోటక్.. రిటైర్మెంట్ అనంతరం కోచ్‌గా తన రెండో ఇన్నింగ్స్ ను ప్రారంభించాడు. సౌరాష్ట్ర హెడ్ కోచ్‌గా పనిచేసిన అతను అనంతరం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)లో బ్యాటింగ్ కోచ్‌గా చేరాడు. గత నాలుగేళ్లుగా ఇండియా-ఏ హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.బంగ్లాదేశ్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా పర్యటనల్లో భారత్-ఏ జట్టును పర్యవేక్షించాడు. ఐపీఎల్ 2017లో గుజరాత్ లయన్స్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గానూ సేవలందించాడు. 'ఇండియా బ్యాటింగ్ కోచ్ పదవి కోసం సితాన్షు కోటక్ పేరును పరిశీలించాం. ఫిబ్రవరి జరిగే ఛాంపియన్స్ ట్రోఫీతోనే అతను బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఈ విషయమై బీసీసీఐ త్వరలోనే అధికారిక ప్రకటన చేయనుంది. గత రెండు సిరీస్‌ల్లో టీమిండియా బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సీనియర్లు కూడా బ్యాటింగ్‌లో తడబడుతున్నారు. బ్యాటింగ్ పాయింట్ ఆఫ్ వ్యూలో టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.'అని ఓ అధికారి పేర్కొన్నాడు.ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ వ్యవహరిస్తుండగా.. బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్ పనిచేస్తున్నాడు. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్, అసిస్టెంట్ కోచ్‌లుగా అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ డస్కాటేలు ఉన్నారు. అభిషేక్ నాయర్ రోల్ బ్యాటర్లకు అండగా ఉండటమేనని, గంభీర్ స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్‌ను తీసుకోలేదు. దాంతో విక్రమ్ సింగ్ రాథోడ్ అనంతరం టీమిండియాకు స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్ లేకుండా పోయాడు.

## తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నా

### బోర్డుకు తెలియజేసిన రోహిత్ శర్మ

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన భవితవ్యంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ.. కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్.. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గానూ తడబడుతున్నాడు. శ్రీలంక గడ్డపై వన్డే సిరీస్‌ను కోల్పోవడంతో పాటు సొంతగడ్డపై ఎన్నడూ లేని విధంగా టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ అవ్వడం.. ఆసీస్ గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 1-3తో చేజార్చుకోవడంతో రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చివరి 8 టెస్ట్‌ల్లో టీమిండియాకు కావాల్సిన మూడు విజయాలను రోహిత్ అందించలేకపోయాడు. దాంతో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కించుకోలేకపోయింది. పేలవ బ్యాటింగ్‌తో ఆసీస్‌తో చివరి టెస్ట్‌కు రోహిత్ శర్మనే స్వయంగా తప్పుకున్నాడు. తుది జట్టు నుంచి తప్పుకున్న టీమిండియా కెప్టెన్‌గానూ రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. పేలవ బ్యాటింగ్, చెత్త కెప్టెన్సీ నేపథ్యంలో రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాలని అభిమానులు, క్రికెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. జట్టు నుంచి తప్పుకొని కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా పేలవ ప్రదర్శనపై ఇటీవలే బీసీసీఐ సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రోహిత్ శర్మతో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. జట్టు పేలవ ప్రదర్శనతో పాటు సిరీస్ మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడం వంటి విషయాలపై బీసీసీఐ వివరణ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సమావేశానికి సంబంధించిన వివరాలు ఇప్పటి వరకు అధికారికంగా బయటకు రాలేదు. కానీ అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో కఠిన ఆంక్షలు అమలు చేయాలని గౌతమ్ గంభీర్ బీసీసీఐకి సూచించనట్లు వార్తలు వచ్చాయి.

## టెస్టు జట్టుకు కెప్టెన్‌గా పంత్ ను నియమించే అవకాశం

**అక్షిత ప్రతినిధి :**

భారత క్రికెట్‌లో కెప్టెన్సీ అంశం గత కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. రోహిత్ శర్మ తర్వాత టెస్టు జట్టుకు కెప్టెన్‌గా ఎవరు వ్యవహరిస్తారనే దానిపై చర్చ సాగుతోంది. చాలా మంది నిపుణులు ఈ బాధ్యత కోసం స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ పేరును కూడా సూచిస్తున్నారు. ఇది జరుగుతుందా లేదా అనేది రాబోయే నెలల్లో మాత్రమే తెలుస్తుంది. కానీ, అంతకుముందే పంత్ ఇప్పటికే జట్టు కమాండ్‌ను పొందాడు. ఇది టీమ్ ఇండియా కాదు. ఢిల్లీ క్రికెట్ జట్టు కమాండ్. అవును, స్టార్ వికెట్ కీపర్ రంజీ ట్రోఫీ తదుపరి మ్యాచ్‌కి ఢిల్లీ క్రికెట్ జట్టు కెప్టెన్సీని పొందాడు. ఈ మ్యాచ్‌కు ఢిల్లీ జట్టును జనవరి 17 శుక్రవారం ప్రకటించనున్నారు. రంజీ ట్రోఫీ గ్రూప్ దశ జనవరి 23 నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో టీమ్ ఇండియాలోని కొంతమంది ఆటగాళ్లు కూడా ఆడబోతున్నారు. ఢిల్లీ వైపు నుంచి పంత్ ఇప్పటికే తన లభ్యత గురించి అసోసియేషన్ అధ్యక్షుడికి తెలియజేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు జట్టుకు సారథి కూడా చేస్తాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఢిల్లీ తన తదుపరి మ్యాచ్‌ని సౌరాష్ట్రతో ఆడాల్సి ఉంది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, జనవరి 17, శుక్రవారం, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ ఈ మ్యాచ్ కోసం జట్టును ప్రకటిస్తుంది. నివేదికలో, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధికారిని ఉటంకిస్తూ, ఈ సమావేశంలోనే పంత్ పేరు ఆమోదించబడుతుందని చెబుతున్నారు. ఈ సమయంలో, 38 మంది ఆటగాళ్లతో కూడిన జట్టులో ఈ మ్యాచ్ కోసం జట్టును ఎంపిక చేస్తారు. ప్రస్తుతం ఈ జట్టును తదుపరి మ్యాచ్‌కు మాత్రమే ఎంపిక చేస్తున్నారు. ఆ తర్వాత కూడా ఢిల్లీ గ్రూప్ దశలో చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, అందులో పంత్ ఆడే అవకాశం లేదు. విరాట్ కోహ్లీ విషయానికి వస్తే, ఇప్పటి వరకు స్టార్ బ్యాట్స్‌మెన్ నుంచి డీడీసీఏ ఎలాంటి అప్‌డేట్‌ను అందుకోలేదు. పంత్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కోహ్లీ ఈ మ్యాచ్‌కు అందుబాటులోకి వస్తాడా లేదా అన్నది అందరి దృష్టి కోహ్లీపైనే ఉంది. అలాగే, ఇటీవల రోహిత్ శర్మ ముంబై రంజీ జట్టుతో ప్రాక్టీస్ చేశాడు. అతను కూడా తదుపరి మ్యాచ్‌లో పాల్గొనవచ్చని సూచించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టులో భాగమైన కోహ్లీలాగే యశస్వి జైస్వాల్ (ముంబై), శుభ్‌మన్ గిల్ (పంజాబ్) తమ తమ జట్లతో ఆడేందుకు అంగీకరించారు.



# ఇన్వెస్టర్లకు స్ట్రోక్ తెప్పించిన స్టాక్ మార్కెట్లు..

## రూ.24.69 లక్షల కోట్ల సంపద ఆవిరి!

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

భారతీయ స్టాక్ మార్కెట్లలో వరుస నష్టాలు.. మదుపరులకు స్ట్రోక్ తెప్పిస్తున్నాయి. సోమవారం బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ మరో 1,000 పాయింట్లకుపైగా పడిపోయింది. దేశ, విదేశీ ప్రతికూల పరిస్థితులు.. ఈక్విటీ మార్కెట్లను గట్టిగానే కుదిపేస్తున్నాయి మరి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ 1,048.90 పాయింట్లు లేదా 1.36 శాతం దిగజారి 77వేల మార్కుకు దిగువన 76,330.01 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,129.19 పాయింట్లు కోల్పోవడం గమనార్హం. 508 స్టాక్స్ 52 వారాల కనిష్ఠాన్ని తాకడం గమనించదగ్గ అంశం. ఇక నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 345.55 పాయింట్లు లేదా 1.47 శాతం క్షీణించి 23,085.95 వద్ద ముగిసింది. దీంతో వరుసగా నాల్గోరోజూ సూచీలు నష్టాలకే పరిమితమైనైట్టైంది.వరుస నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు.. మదుపరుల సంపదను లక్షల కోట్ల రూపాయల్లో కరిగించేస్తున్నాయి. గత నాలుగు రోజుల్లో బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.24,69,243.3 కోట్లు హరించుకుపోయింది. సోమవారం మార్కెట్ సమయం ముగిసేనాటికి రూ.4,17,05,906.74 కోట్లు (4.82 ట్రిలియన్ డాలర్లు)గానే ఉన్నది.

నష్టాలకు ప్రధాన కారణాలు

పెరిగిన ముడి చమురు ధరలు
తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు
రూపాయి మారకం విలువ పతనం
ఫెడ్ వడ్డీరేట్ల కోతలు అంతంతేనన్న అంచనాలు
నిరాశపరుస్తున్న కంపెనీల ఆర్థిక ఫలితాలు

### బ్యాంకింగ్ బేజార్

దేశీయ స్టాక్ మార్కెట్లలో బ్యాంకింగ్ రంగ షేర్ల పరిస్థితి మరీ దయనీయంగా తయారైంది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో అత్యంత విలువైన 10 సంస్థల్లో ఐదింటి మార్కెట్ విలువ గత వారం రూ.1,85,952.31 కోట్లు పడిపోయింది. ఇందులో బ్యాంకింగ్ రంగ సంస్థలే ఎక్కువగా ఉండటం గమనార్హం. వీటిలో ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజాలు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్‌తోపాటు ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) కూడా ఉన్నది. గత వారం ట్రేడింగ్ జరిగిన ఐదు రోజుల్లో సెన్సెక్స్ 1,844.2 పాయింట్లు పతనమైన విషయం తెలిసిందే. దీంతో ఆయా సంస్థల మార్కెట్ విలువ కూడా బాగానే క్షీణించింది. ఫలితంగా మదుపరులు లక్షల కోట్ల రూపాయల్లో నష్టపోయారు. ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువే ఈ 5 రోజుల్లో రూ.70వేల కోట్లకుపైగా పడిపోయింది. ఇదిలావుంటే మార్కెట్ విలువపరంగా సెన్సెక్స్‌లో అగ్రస్థానంలో ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.16.81 లక్షల కోట్లతో కొనసాగుతున్నది.



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## టోకు ధరలు పైపైకి

### డిసెంబర్‌లో 2.37 శాతంగా ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణ గణాంకాలు విజృంభించాయి. గత నెల డిసెంబర్‌లో 2.37 శాతానికి ఎగబాకాయి. ఆహారేతర, ముఖ్యంగా తయారీ రంగ వస్తూత్పత్తుల రేట్లు పరుగులు పెట్టడమే ఇందుకు ప్రధాన కారణం. ఇంధనం, విద్యుత్తు ప్రియమైనట్టు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వివరాల్లో తేలింది. నిజానికి 2023 డిసెంబర్‌లో ఇది 0.86 శాతంగానే ఉన్నది. ఇక గత ఏడాది నవంబర్‌లో 1.89 శాతంగా నమోదైంది. కాగా, ఆహార ద్రవ్యోల్బణం 8.47 శాతంగా ఉన్నది. నవంబర్‌లో ఇది 8.63 శాతంగా ఉన్నట్టు వెల్లడైంది. తృణధాన్యాలు, పప్పులు, గోధుమల ధరలు దిగిరావడం కలిసొచ్చింది.

### దిగిరాని కూరగాయల రేట్లు

కూరగాయల రేట్లు మాత్రం దిగిరావడం లేదు. హోల్‌సేల్ మార్కెట్‌లో ఆయా వెజిటెబుల్స్ ధరలు కిలో రూ.40-80 వరకు పలుకుతున్నాయి. ఇక రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.60 నుంచి రూ.120పైనే ఉన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ధరల పెరుగుదల 28.65 శాతంగా ఉన్నది. గత నెల ఆలుగడ్డ రేటు 93.20 శాతం, ఉల్లిగడ్డ ధర 16.81 శాతం చొప్పున పెరిగాయి. నూనె గింజల రేటూ 2.46 శాతం పెరిగింది. నవంబర్‌లో ఇది 0.98 శాతం మేర తగ్గడం గమనార్హం.



# బొగ్గు కుంభకోణం కేసు నుంచి తప్పుకున్న జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్




**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బొగ్గు కుంభకోణంపై నమోదు అయిన కేసులపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ కేసుల్ని విచారిస్తున్న ధర్మాసనం నుంచి సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్ తప్పుకున్నారు. ఓ కేసులో తాను లాయర్‌గా వాదించినట్లు ఆయన పేర్కొన్నారు. బొగ్గు స్కామ్‌పై కేసుల విచారణకు కొత్త ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. సుప్రీం ధర్మాసనంలో జస్టిస్ సంజయ్ కుమార్ కూడా ఉన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి జరిగే విచారణల కోసం కొత్త త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. బొగ్గు కుంభకోణాలపై హైకోర్టుల్లో విచారణ చేపట్టరాదు అని గతంలో సుప్రీం పేర్కొన్నది.

# మాజీ మంత్రి జ్యోతిప్రియాకు బెయిల్ మంజూరు



**కోల్‌కతా, అక్షిత ప్రతినిధి :**

పశ్చిమ బెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి జ్యోతిప్రియా మాలిక్‌కు కోల్‌కతాలో మనీల్యాండరింగ్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రజా పంపిణీ స్కీమ్‌లో జరిగిన స్కామ్‌లో 14 నెలలుగా మాలిక్ జైలుశిక్ష అనుభవించారు. 50 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ఇద్దరు 25వేల బాండ్‌పై సాక్షి సంతకాలు చేసిన తర్వాత బెయిల్ మంజూరీ చేశారు. 2023 అక్టోబర్ 27వ తేదీన మాలిక్‌ను ఈడీ అరెస్టు చేసింది. రేషన్ షాపులకు పంపిన ఆహారధాన్యాలను.. అక్రమమార్గంలో దారి మళ్లించి, వాటిని మార్కెట్‌లో అమ్ముకున్నట్లు మాజీ మంత్రి మాలిక్‌పై ఆరోపణలు ఉన్నాయి. 2023, డిసెంబర్ 12వ తేదీన మాలిక్‌పై ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణకు సహకరించాలని మాలిక్‌కు కోర్టు చెప్పింది. ప్రతి రోజు కోర్టుకు హాజరుకావాలని పేర్కొన్నది. మొబైల్ నెంబర్ ఇవ్వాలని, పాస్‌పోర్టును సరెండర్ చేయాలని ఆదేశించింది. సాక్ష్యులను ప్రభావితం చేయరాదు అని పీఎంఎల్‌ఏ కోర్టు హెచ్చరించింది. ఆహార, సరఫరాల శాఖకు 2011 నుంచి 2021 మధ్య మాలిక్ మంత్రిగా చేశారు.

# పట్టపగలే దోపిడీ దొంగల హల్‌చల్

## ఎటిఎం వాహనంపై దాడి.. కాల్పులు

## ఒకరి మృతి.. మరో ఇద్దరికి గాయాలు

**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**

కర్ణాటక రాష్ట్రంలో పట్టపగలే దారి దోపిడీ దొంగలు రెచ్చిపోయారు. ఏటీఎం డబ్బులు పెట్టేందుకు వచ్చిన వాహనంపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరు మరణించగా.. ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలయ్యాయి. ఈ ఘటన బీదర్‌లో చోటు చేసుకుంది. ఏటీఎంకు డబ్బులు తరలిస్తున్న వాహనంపై దోపిడీ దొంగలు దాడి చేశారు. బైక్‌పై వచ్చిన దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ సెక్యూరిటీ గార్డు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు బ్యాంకు సిబ్బందికి గాయాలైనట్లు తెలిసింది. దాడి అనంతరం డబ్బు పెట్టెలతో దుండగులు అక్కడి నుంచి ఉడాయించారు. అందులో సుమారు రూ.93 లక్షల నగదు ఉన్నట్లు సమాచారం. మరోవైపు దాడి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిని అక్కడికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన సిబ్బందిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

# సినీనటుడు సైఫ్‌అలీఖాన్‌పై దాడి

## సుమారు ఆరుచోట్ల బలమైన గాయాలు

## రెండున్నర గంటల పాటు సైఫ్‌కు సర్జరీ

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

ముంబైలోని తన ఇంట్లో బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు ఓ దుండగడు. గురువారం తెల్లవారుజామున రెండు గంటల ప్రాంతంలో అతనిపై అటాక్ జరిగింది. దొంగతనం కోసం వచ్చిన వ్యక్తి.. హీరో సైఫ్ అలీఖాన్‌పై వాగ్వాదానికి దిగాడని, ఆ తర్వాత కత్తితో అటాక్ చేసినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నట్లు వెల్లడించారు. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారం క్రితం అతను స్విట్జర్లాండ్ నుంచి తిరిగి వచ్చాడు. భార్య కరీనా కపూర్, ఇద్దరు పిల్లలతో కలిసి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకునేందుకు యూరోప్ వెళ్లాడు. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు డాక్టర్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు డాక్టర్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు డాక్టర్లు వెల్లడించారు. న్యూరోసర్జన్ నితిన్ దంగే, కాస్మెటిక్ సర్జన్ లీనా జైయిన్, అనస్థటిస్ట్ నిషా గాంధీ.. ప్రస్తుతం సైఫ్‌కు చికిత్స అందించినట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్ నీరజ్ ఉత్తమని తెలిపారు. సైఫ్ ఇంట్లో పనిచేసే పనిమనిషి చేయికి కూడా కత్తి గాయాలు అయ్యాయి.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత

## మూసివేతకు ఎలాంటి బెదిరింపులు లేవు

## హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే

## గతంలో ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా

## సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గతంలో ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక ఏ స్థాయిలో ప్రకంపనల్ని సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశ కార్పొరేట్ వర్గాల నుంచి రాజకీయ రంగం దాకా ఈ అంశం కుదిపేసిన విషయం తెలిసిందే. ఆ సంస్థ ఇచ్చిన రిపోర్ట్ దెబ్బకి అదానీ షేర్లు కుదేలయ్యాయి. ఈ సంస్థ రిపోర్ట్ భారత స్టాక్ మార్కెట్లను కూడా వణికించింది. అయితే, తాజాగా ఈ సంస్థ సంచలన నిర్ణయం ప్రకటించింది. కంపెనీ కార్యలాపాలను మూసివేస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు నాథన్ అండర్సన్ తాజాగా ప్రకటించారు. సంస్థ మూసివేత గురించి కొంతకాలంగా తన ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులతో చర్చించినట్లు చెప్పారు. అనేక చర్చల తర్వాత సంస్థను మూసివేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ మూసివేత వెనుక ఎలాంటి బెదిరింపులు, భయాలు, ఆరోగ్య కారణాలు, వ్యక్తిగత అంశాలూ లేవని స్పష్టం చేశారు. తమ ప్రణాళికలు, ఐడియాలు ముగియడంతోనే ఈ నిర్ణయానికి వచ్చినట్లు వివరించారు. 'హిండెన్ బర్గ్ నా జీవితంలో ఓ అధ్యాయం మాత్రమే. సంస్థ స్థాపించినప్పుడు నన్ను నేను నిరూపించుకునేందుకు ఎంతో కష్టపడేవాడిని. అయితే ఇప్పుడు నేను కంఫర్ట్ జోన్‌లో ఉన్నానని అనిపిస్తోంది. ఈ సంస్థ వల్ల ఎంతో సాహసం చేశాను. ఎన్నో ఇబ్బందులు, సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొన్నా. అయినప్పటికీ ఎంతో ఉత్సాహంగా పనిచేశా. ఇదంతా నాకో ప్రేమ కథలా అనిపిస్తోంది. ఇకపై నా భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి పెడతాను' అని నాథన్ అండర్సన్ పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అదానీ గ్రూప్‌పై 106 పేజీల రిపోర్టును రిలీజ్ చేసింది. అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదని, స్టాక్ మార్కెట్లలో గ్రూప్ కంపెనీల షేర్ల విలువ పెరిగేలా అక్రమాలకు దిగుతున్నదని సంచలన ఆరోపణలు చేసింది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ ఏకంగా రూ.12 లక్షల కోట్లు హరించుకుపోయింది. అదానీ సంస్థల్లో ఆయా కంపెనీల పెట్టుబడులు, ముఖ్యంగా ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్‌ఐసీ కొన్న వాటాలపై పెద్ద ఎత్తున దుమారం రేగినది విదితమే. చివరకు అదానీ వ్యాపార విస్తరణకు కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సహకరించిందని, దీనిపై లోతుగా దర్యాప్తు జరుగాలని పార్లమెంట్‌లో విపక్షాలన్నీ పట్టుబట్టినదీ తెలిసిందే.

# దాడికి ముందు సైఫ్ ఇంట్లోకి ఎవరూ ప్రవేశించలేదు

## ఇంట్లో ఉన్న వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని అనుమానం

## సైఫ్‌తో పాటు మరో మహిళకు కూడా గాయాలు

## దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు



**ముంబై, అక్షిత ప్రతినిధి :**

సైఫ్‌పై దాడి ఘటన జరగడానికి రెండు గంటల ముందు వరకూ సైఫ్ నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ ప్రవేశించలేదని తేలింది. సీసీటీవీ ఫుటేజ్‌లో ఎవరూ అనుమానాస్పదంగా కూడా కన్పించలేదు. దీంతో ఇంట్లో ఉన్న వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో ఒక డక్ట్ ఉందని, అది అతని బెడ్ రూమ్‌లో తెరుచుకుంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నిందితుడు అక్కడి నుంచే అతని ఇంట్లోకి ప్రవేశించి ఉండొచ్చన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ దాడిలో సైఫ్ అలీఖాన్‌తో పాటు అతని నివాసంలోని మహిళా సిబ్బంది కూడా కత్తిపోట్లకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సదరు మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు సైఫ్ అలీఖాన్ సిబ్బందిలోని ఐదుగురిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది.

# సైఫ్‌పై దాడి అనంతరం లీలావతి ఆస్పత్రికి తరలింపు

## పెద్దకుమారుడు ఇబ్రహీం ఆటోలో తరలించినట్లు కథనాలు

## ఆస్పత్రికి చేరుకున్న నటుడు షారూఖ్ ఖాన్

**ముంబయి, అక్షిత ప్రతినిధి :**

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై గుర్తుతెలియని దుండగుడు దాడికి గాయపడిన సైఫ్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సైఫ్‌ను ఆయన పెద్ద కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ ఆటోలో ఆస్పత్రికి తీసుకువచ్చినట్లు ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో కథనాలు ప్రచురితమయ్యాయి. దాడి జరిగిన సమయంలో ఇంటి వద్ద కారు సిద్ధంగా లేకపోవడంతో.. ఇబ్రహీం తన తండ్రిని ఆటోలో తీసుకువచ్చాడని సమాచారం. బాంద్రాలోని సైఫ్ నివాసంలో గురువారం తెల్లవారుజామున 2.30 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. సైఫ్, అతడి కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా.. దుండగుడు సైఫ్ చిన్న కుమారుడు జేహ్ గదిలో నక్కినట్లు పలు వార్తలు వచ్చాయి. దుండగుడిని చూసిన జేహ్ కేర్‌టేకర్ కేకలు వేయగా సైఫ్ అక్కడికి చేరుకొన్న సమయంలో పెనుగులాట జరిగింది. ఈక్రమంలో సైఫ్ గాయపడ్డారు. ఆరుచోట్ల కత్తి గాయాలయ్యాయి. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ని హుటాహుటిన లీలావతి ఆస్పత్రికి తరలించారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన క్షేమంగా ఉన్నారని వైద్యులు ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. దుండగుడిని పట్టుకునేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈక్రమంలోనే సైఫ్ నివాసానికి చేరుకొని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. వేలి ముద్రలు సేకరించారు. సైఫ్ నివాసంలో పనిచేస్తోన్న వారందరినీ ప్రశ్నించారు. ఎ÷-లోర్ పాలిషింగ్ చేసే వ్యక్తులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సైఫ్‌పై జరిగిన దాడి గురించి తెలుసుకుని సినీ ప్రముఖులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఆయన్ని పలకరించేందుకు పలువురు తారలు లీలావతి ఆస్పత్రికి వెళ్తున్నారు. నటుడు షారుక్ ఆస్పత్రికి బయలుదేరిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. సైఫ్ కుటుంబ సభ్యులు, స్నేహితులు ఇప్పటికే ఆస్పత్రికి చేరుకుని నటుడి యోగక్షేమాలు చూసుకుంటున్నారు.

# అఫ్ఘాన్‌లో భూకంపం

**కాబూల్, అక్షిత ప్రతినిధి :**

ఆఫ్ఘనిస్తాన్‌లో గురువారం ఉదయం భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్‌స్కేల్‌పై 4.2గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. గురువారం తెల్లవారుజామున 2.52 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. వెడల్పు 36.65, పొడవు : 71.33, లోతు : 180 కి.మీ మేర భూమి కంపించిందని ఎన్‌సిఎస్ ఎక్స్ పోస్టులో పేర్కొంది. ఈ భూప్రకంపనల ధాటికి ఇళ్లు నేలమట్టమయ్యాయి. ÷ూగా, బుధవారం ఉదయం భూకంపం సంభవించింది. మళ్లీ వెంటనే గురువారం కూడా సంభవించిందని ఎన్‌సిఎస్ తెలిపింది.

# సుప్రీంకోర్టులో బీఆర్‌ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్‌ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్‌ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్‌ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్‌ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్‌ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్‌ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్‌ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్‌ఎస్ విజ్ఞప్తి చేసింది.

# పక్కదారి పట్టిన సంక్రాంతి సంబరాలు

## బాబు ఏలుబడిలో జూదంగా మారిన పండగ

## పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి విమర్శలు

**కడప, అక్షిత ప్రతినిధి :**

రైతుల, ప్లలెల, అల్లుళ్ళ, మహిళల పండుగగా సంతోషంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి పండుగ చంద్రబాబు పాలనలో జూదగాళ్ళ, త్రాగుబోతు, పందెం రాయుళ్ళ పండుగగా తయారుకావడం దురదృష్టకరమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంప్లలెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కొన్ని కొన్ని జిల్లాలలో అక్కడక్కడా కొడిపందేల బరులు ఏర్పాటు చేసేవారని కాని ఈ సారి అన్ని జిల్లాల్లో దాదాపు అన్ని మండలాల్లో బరులు ఏర్పాటు చేశారని తెలిపారు. బరుల వద్ద మద్యం ఏరులై పారిందని చెప్పారు. బార్లు, బెల్టు షాపులు వెలిశాయాని చెప్పారు. మూడు ముక్కలాట, మంగతై, జూదం విచ్చలవిడిగా జరిగినట్లు చెప్పారు. కొన్ని చోట్ల అశ్లీల నృత్య ప్రదర్శనలు జరిగినట్లు చెప్పారు. గతంలో గుడివాడ క్యాసినో గురించి విన్నామని ఈ సారి అనేక చోట్ల క్యాసినోలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బరులు టిడిపి కూటమి నాయకుల ఆదాయవనరులుగా మారాయని తెలిపారు. ఇదేనా చంద్రబాబు ఆశించిన స్వర్ణాంధ్ర అని ప్రశ్నించారు. ఇదేనా వికసిత ఆంధ్ర అన్నారు. ఇదేనా ఆరోగ్య, ఆనంద, సంపద ఆంధ్ర అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినట్లు చెప్పారు. ఇలాగే కొనసాగితే పూర్తిగా క్షీణించి అరాచక, ఆటవిక ఆంధ్ర ప్రదేశ్ అవుతుందని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

7
హైదరాబాద్
శుక్రవారం,
17 జనవరి 2025

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

www.aakshitha.com

సినిమా
CINEMA



# తమిళ, కన్నడలో అవకాశాలు

‘బేబీ’ చిత్రం కథానాయిక వైష్ణవి చైతన్య కెరీర్‌ను మలుపుతిప్పింది. ఈ సినిమాలో ఆమె అభినయానికి మంచి ప్రశంసలు దక్కాయి. ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు వరించింది. ప్రస్తుతం సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటూ కథాబలమున్న చిత్రాలనే అంగీకరిస్తున్నది వైష్ణవి చైతన్య. ప్రస్తుతం ఈ భామ తెలుగులో సిద్ధు జొన్నలగడ్డ సరసన ‘జాక్’ చిత్రంలో నటిస్తున్నది. మరికొన్ని పెద్ద చిత్రాలు చర్చల దశలో ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సొగసరికి తమిళం, కన్నడ ఇండస్ట్రీల నుంచి కూడా భారీ ఆఫర్లొస్తున్నట్లు తెలిసింది. అక్కడ రెండు చిత్రాలకు ఆమె సైన్ చేశారని సమాచారం. ఈ ఏడాది తెలుగుతో పాటు తమిళ, కన్నడ భాషల్లో కూడా మంచి విజయాలను సొంతం చేసుకుంటానని ధీమా వ్యక్తం చేస్తున్నది వైష్ణవి చైతన్య. సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో తన సినిమాలకు సంబంధించిన విశేషాలను పంచుకుంటుంది వైష్ణవి చైతన్య. తాజాగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫొటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ కొత్త ఏడాది నటిగా తనను మరో మెట్టెక్కిస్తుందనే నమ్మకంతో ఉంది వైష్ణవి చైతన్య.

# గోల్డెన్‌జూబ్లీలోకి అన్నపూర్ణ స్టూడియో

హైదరాబాద్‌లోని ప్రముఖ సినీ స్టూడియో అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేసి యాభైఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా అగ్ర నటుడు అక్కినేని నాగార్జున స్పెషల్ వీడియోను విడుదల చేశారు. రోడ్లులేని రోజుల్లో నాన్న ఇంత పెద్ద స్టూడియోను నిర్మించారని, ఎంతో మంది టెక్నీషియన్స్, ఆర్టిస్టులు, దర్శకులకు అన్నపూర్ణ స్టూడియో ఉపాధి కల్పించిందని నాగార్జున గుర్తుచేసుకున్నారు. ‘విజయాలు సాధించిన ప్రతీ పురుషుడి వెనక ఓ మహిళ ఉంటుందని నాన్న నమ్మేవారు. ఆయన విజయాలకు కూడా అమ్మే కారణమని ఆయన బలంగా విశ్వసించేవారు. అందుకే స్టూడియోకు అన్నపూర్ణ అని నామకరణం చేశారు.





# మధ్యతరగతి అబ్బాయి ప్రేమకథ

‘బేబీ’ చిత్రంలో జంటగా నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య. వీరిద్దరు కలిసి మరోమారు వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. 90’%o% వెబ్‌సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ఆదిత్య హాసన్ ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించనుంది. బుధవారం అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. 90’%o% సిరీస్‌లో చిన్నపిల్లవాడు ఆదిత్య పెరిగి పెద్దయ్యాక అతనికి ఓ అందమైన ప్రేమకథ ఉంటే ఎలా ఉంటుందనే ఊహ నుంచే ఈ కథ పుట్టినట్లు అనౌన్స్‌మెంట్ వీడియోలో చూపించారు. ‘



# గ్రీన్-శారీలో తన అందాలతో అదరగొడుతున్న శ్రద్ధా దాస్

# ప్రేమికుల రోజున ‘దిల్ రూబా’

‘క’ సినిమాతో గత ఏడాది మంచి విజయాన్ని అందుకున్న యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం ‘దిల్ రూబా’. విశ్వకరుణ్ దర్శకుడు. శివమ్ సెల్యూలాయిడ్స్, సారెగమ మ్యూజిక్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. సంక్రాంతి సందర్భంగా కొత్త లుక్‌ను విడుదల చేశారు. ఇందులో కిరణ్ అబ్బవరం ఉత్సాహభరితమైన మూడ్‌లో కనిపిస్తున్నారు. ‘లవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. కిరణ్ అబ్బవరం పాత్ర గత చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంటుంది. చక్కటి ప్రేమకథతో పాటు పవర్‌ఫుల్ యాక్షన్, కామెడీ అంశాలతో ఆకట్టుకుంటుంది. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తున్నది’ అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, ప్రొడక్షన్ డిజైనర్: సుధీర్, నిర్మాతలు: రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ, రచన–దర్శకత్వం: విశ్వకరుణ్.



# ‘డియర్ కృష్ణ’.

పి.ఎన్.బి సినిమాస్ బ్యానర్ పై రూపొందిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ‘డియర్ కృష్ణ’. ఈ చిత్ర ట్రైలర్‌ను తాజాగా రైటర్, డైరెక్టర్ విజయేంద్ర ప్రసాద్, హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా విడుదల చేశారు. పీఎన్ బలరామ్ రచయిత, నిర్మాతగా, దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్షయ్ హీరోగా నటించిన ఈ చిత్రంలో ‘ప్రేమలు’ చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్ని దోచుకున్న మమిత బైజు కీలక పాత్రలో నటిస్తుండగా, ఐశ్వర్య మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు.ఈ సందర్భంగా రచయిత విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ,’ట్రైలర్ చాలా బాగుంది. ఇందులోని ప్రతి షాట్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# నాడు తాగే నీళ్లు సైతం కలుషితం

## జగన్ పాలనపై మంత్రి నిమ్మల మండిపాటు

## పాలకొల్లు నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన

**పాలకొల్లు, అక్షిత ప్రతినిధి :**

గత వైసిపి ప్రభుత్వ హయాంలో పరిశ్రమలు వెనక్కి వెళ్లడంతో పాటు పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వైపు చూడాలంటే భయపడేవారని జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. నేటి కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం నుండి వెళ్లిపోయిన పరిశ్రమలు తిరిగి వస్తున్నాయని చెప్పారు. పాలకొల్లు నియోజకవర్గం 3 గ్రామాల్లో రూ 3.30 కోట్లతో సిమెంటు రోడ్లు, డ్రెన్లు, మంచినీటి సరఫరా నిర్మాణ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నాడు జగన్ పాలనలో తాగే నీళ్లు సైతం కలుషితమై ఇంటి ముందు కల్లాపు వేసుకునేందుకు కూడా పనికి వచ్చేది కాదు. నేడు చంద్రబాబు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున రాబోతున్నాయి. చంద్రబాబు పాలనలో జరిగే అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేని జగన్ సొంత విష పత్రిక ద్వారా అబద్దాలు, అసత్యాలు రాయిస్తున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్టాన్ని విధ్వంసానికి గురిచేసి 20 నుండి 30 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని చెప్పారు. చంద్రబాబు 2047 నాటికి ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధిలో మొదటి స్థానంలోకి తీసుకెళ్లాలనే విజన్ తో పనిచేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పాల్గొన్నారు.

# సైఫ్ అలీ ఖాన్‌పై దాడికి దిగిన దుండగుడి ఫోటో విడుదల

## సిసి ఫుటేజి ఆధారంగా పోలీసలు దర్యాప్తు

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ పై గురువారం తెల్లవారుజామున దొంగ కత్తితో దడి చేసిన ఘటనతో బాలీవుడ్ సినీ పరిశ్రమతోపాటూ ముంబై నగరం మొత్తం ఉలిక్కిపడింది. తాజాగా దాడి చేసిన దొంగ ఫోటోను విడుదల చేశారు. ఈ ఫోటో ఆధారంగా గాలింపు ముమ్మరం చేశారు. అయితే ఓ వ్యక్తి సైఫ్ అలీ ఖాన్ ఇంటికి ఉదయం 2:30 గంటల సమయంలో దొంగతననానికి రావడంతో అది గమనించి సైఫ్ అలీఖాన్ దొంగని అడ్డుకునే ప్రయత్నం చెయ్యగా దొంగ అతడిపై కత్తితో దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో సైఫ్ కి దాదాపుగా 6 కత్తి పోట్లు పడగా తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో ఈ కేసుని పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ దృశ్యాలు ఆధారంగా ఛేదించేందుకు యత్నిస్తున్నారు. ఇందులో సైఫ్ ఇంట్లోకి దొంగ చొరబడుతున్న సమయంలో అతడి ఫోటోని గుర్తించారు. ఈ వీడియోలో దొంగ ముఖానికి ఎటువంటి మాస్క్ ధరించకుండా ధైర్యంగా సీసీ కెమెరాలని చూస్తూ మెట్లు దిగుతూ కనిపించాడు. దీంతో కొందరు నెటిజన్లు ఈ విషయంపై స్పందిస్తూ సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి దొంగతనం చేసే ఉద్దేశంతో రాలేదని దీనివెనుక మరేదో కారణం కచ్చితంగా ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఇలా ఉండగా ఘటన జరిగిన తర్వాత సైఫ్ అలీ ఖాన్ ని ఆయన కొడుకు ఇబ్రహీం అలీ ఖాన్ ఆటోలో తన ఇంటికి దగ్గర్లో ఉన్న లీలావతి హాస్పటల్ కి హుటాహుటీన తరలించాడు. దీంతో సమయానికి సైఫ్ హాస్పిటల్ లో చేరడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం సైఫ్ ఆలీ ఖాన్ ని పరామర్శించేందుకు సెలబ్రేటీలు, సన్నిహితులు లీలావతి హాస్పిటల్ కి క్యూ కడుతున్నారు.

# హైదరాబాద్‌లో బీదర్ దొంగల కాల్పులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ నడిబొడ్డు అఫ్జల్ గంజ్‌లో కాల్పులు కలకలం రేపాయి. బీదర్ పోలీసులపై ఏటీఎం దొంగల ముఠా కాల్పులు జరిపింది. పోలీసులపై మూడు రౌండ్లు ÷రిరగ్ చేసిన దుండగులు అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రావెల్స్ ఆఫీసులోకి పారిపోయారు. సమాచారం అందుకున్న లోకల్ పోలీసులు రంగంలోకి దిగి నిందితులను పట్టుకునేందుకు వేట కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం కర్ణాటకలోని బీదర్‌లో ఓ ఏటీఎం క్యాష్ వ్యాన్‌పై దొంగల ముఠా కాల్పులు జరిపారు. ఈ కాలుల్లో ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది అక్కడికక్కడే మృతి చెందారు. డబ్బులతో పరారైన దొంగల ముఠా హైదరాబాద్?కు వచ్చారు. సమాచారం అందుకున్న బీదర్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు హైదరాబాద్?కు వచ్చారు. అఫ్జల్ గంజ్?లో తలదాచుకున్న దొంగలు బీదర్ పోలీసులను చూసి వారిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ బస్ క్లీనర్ గాయపడ్డట్లు సమాచారం. పోలీసుల నుండి తప్పించుకునేందుకు మూడు రౌండ్ల కాల్పులు జరిపిన దొంగల ముఠా.. పక్కనే ఉన్నా ఓ ట్రావెల్స్ ఆఫీసులోకి పారిపోయారు. కాల్పుల ఘటనతో అప్రమత్తమైన సిటీ పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు.

# సైఫ్ ఇంటికి పోలీస్ ఆఫీసర్ దయానాయక్

## దాడి ఘటనపై ఆరా తీసినట్లు సమాచారం

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

ముంబైలోని యాక్టర్ సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి చొరబడి.. అతనిపై కత్తితో దాడి చేసిన తర్వాత.. ఊహించని విధంగా ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ఆఫీసర్ దయానాయక్.. సైఫ్ అలీఖాన్ ఇంటికి చేరున్నారు. సైఫ్ అలీఖాన్ పై దాడి ఘటనను మహారాష్ట్ర సర్కార్ సీరియస్ గా తీసుకున్నది. ఈ క్రమంలోనే విచారణ మొదలుపెట్టేసింది. ఊహించని విధంగా.. 2025, జనవరి 16వ తేదీ మధ్యాహ్నం దయానాయక్ సైఫ్ ఇంటికి వచ్చారు. చాలా సేపు ఇంట్లో తిరిగారు. అక్కడ ఉన్న సిబ్బందిని ప్రశ్నించాడు. విచారణ చేస్తున్న పోలీసు అధికారుల నుంచి దయానాయక్ వివరాలు సేకరించారు. ఇంతకీ ఎవరీ దయానాయక్ అంటారా.. ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్. 1990లో చోటారాజన్ గ్యాంగ్ లోని ఇద్దరిని ముంబై సిటీ నడిబొడ్డున ఎన్ కౌంటర్ చేశారు. అప్పుడు మొదలైంది దయానాయక్ ప్రస్తానం.. ఆ తర్వాత ఏకంగా 80 ఎన్ కౌంటర్స్ చేశారు. అండర్ వరల్డ్ లావాదేవీలు, హత్యలు, సుపారీలపై అతనికి ఉన్న నెట్ వర్క్ వల్లే ఇది సాధ్యం అయ్యింది అంటారు. దయానాయక్ ఎన్ కౌంటర్ల తర్వాత ముంబైలో అండర్ వరల్డ్ యాక్టివిటిస్ చాలా వరకు తగ్గాయి అని చెబుతారు. చాలా చాలా రోజుల తర్వాత దయానాయక్ మళ్లీ మీడియా కంట పడ్డారు. సైఫ్ అలీఖాన్ ఇంటికి రావటం చూస్తుంటే.. ఈ దాడి వెనక అండర్ వరల్డ్ మాఫియా హస్తం ఉందా అనే అనుమానాలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సైఫ్ అలీఖాన్ పై దాడి వెనక అండర్ వరల్డ్ మాఫియా హస్తం ఉండే ఉంటుందనే అనుమానాలు.. దయానాయక్ ఎంట్రీ తర్వాత జోరందుకున్నాయి. ఇక దయానాయక్ వచ్చిన ఎంక్వయిరీ విధానం, ప్రశ్నించిన విధానం.. అతని స్టయిల్ అన్ని చూసిన తర్వాత ముంబై మీడియాలోనూ ఇలాంటి డౌట్స్ చాలా చాలా రావటంతోపాటు.. దయానాయక్ ఎంట్రీ ఎందుకు.. ఏం జరిగింది అనే ప్రశ్నలు తలెత్తాయి.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు జవసత్వాలు

## ఆర్థిక ప్యాకేజీ ప్రకటించే యోచనలో కేంద్రం

## రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు సమాచారం

## కేంద్రమంత్రి కుమారస్వామి నేడు అధికారికంగా ప్రకటించే యోచన?

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆర్థికంగా నష్టాల్లో ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధమైంది. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థికంగా, నిర్వహణ పరంగా నష్టాలను ఎదుర్కొంటోంది. దీన్ని అధిగమించేం దుకు భారీగా సాయం అందించాలని నిర్ణయించింది. గురువారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో స్టీల్ ఎ÷–లాంట్ అంశంపై చర్చ జరిగింది. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్టు సమాచారం. రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ఎ÷–లాంట్‌ను నడిపేందుకు సిద్ధమైనట్టు సమాచారం. దీనికి సంబంధించిన విధివిధానాలను కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి శుక్రవారం వెల్లడించే అవకాశముంది. ఇటీవల సీఎం చంద్రబాబు.. ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసినప్పుడు విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీ అందించాలని కోరిన విషయం తెలిసిందే. స్టీల్ ఎ÷–లాంట్ ప్రైవేటు పరం కాదని గతంలోనే కేంద్ర మంత్రి కుమారస్వామి వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ మార్గాలపై పలుమార్లు మంత్రిత్వశాఖ చర్చలు జరిపింది. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించాలని కేంద్రం గతంలో నిర్ణయం తీసుకుంది. కనీస సామర్థ్యంతో పనిచేస్తుండడమే నష్టాలు పెరిగిపోవడానికి కారణమని కేంద్రం అంచనాకు వచ్చింది. దీంతో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇతర ఉక్కు పరిశ్రమల మాదిరిగా సొంతంగా గనులు లేకపోవడమే విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాలకు కారణమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌ను కూడా కార్మిక సంఘాలు చేస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో కార్మికుల ఆశలు చిగురించాయి. విశాఖ ఉక్కు పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రం సిద్ధం కావడంతో.. ప్రత్యేక ప్యాకేజీ విధివిధానాలు ఎలా ఉంటాయన్న అంశంపై కార్మిక వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఇక ఆర్థిక ప్యాకేజీపై కేంద్రం అధికారిక ప్రకటన వెలువడితే సంస్థతో పాటు ఉద్యోగుల ఆర్థిక కష్టాలు తొలగినట్టే. నాలుగు నెలలుగా జీతాలు లేవంటూ విశాఖ ప్లాంట్ అధికారుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలిశారు. వితంతువులకు పెన్షన్లు కూడా అందడం లేదని సీఎస్‌కు వినతి పత్రం అందజేశారు. విశాఖ ఉక్కు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, ప్రభుత్వం తక్షణమే చేయవలసిన సాయం గురించి సీఎస్‌ను కోరారు. పెద్ద ఎత్తున చేపట్టిన అమరావతి నిర్మాణానికి, పేదల ఇళ్లకు నాణ్యమైన విశాఖ ఉక్కును వినియోగించేలా చూడాలని కోరారు. సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి నెలకు రూ.500 కోట్లు చొప్పున నాలుగు నెలలు అడ్వాన్సుగా ఇచ్చేట్లు ఒప్పించాలని అభ్యర్థించారు. ఇక విశాఖ ఉక్కును కష్టాల నుంచి గట్టెక్కించేందుకు కేంద్రం మంచి ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని యోచిస్తోందని ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఇటీవలే పేర్కొన్నారు. 7.5 మిలియన్ టన్నుల సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ఎ÷–లాంట్.. ఇటీవల కాలంలో ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. పేరుకుపోతున్న అప్పులు, కార్యకలాపాల నిర్వహణకు అడ్డంకులు, అంతర్జాతీయ మార్కెట్లో ఎదురుగాలుల కారణంగా సంస్థ ఇక్కట్ల పాలైంది. అయితే, సంస్థను ఆదుకునేందుకు ఉన్నత స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని స్టీల్ సెక్రెటరీ సందీప్ పౌండ్రిక్ ఇటీవల జాతీయ మీడియాకు తెలిపారు.

# మెచ్చుకోలు ప్రకటను మానండి

## అభివృద్ధి లక్ష్యంగా వాస్తవ దృష్టితో పనిచేయండి

## అధికారులకు మంత్రి సీతక్క సూచనలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు, శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలి, అధికారులు, అమాత్యులు వేర్వురు కాదు, మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు..ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు' అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అధికారులను సున్నితంగా హెచ్చరించారు. అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. రూ.300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను కూడా విడుదల చేశామని తెలిపారు.లపంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్‌లైన్‌లో పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని అన్నారు. అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారికి పోషకాహారం అందించాలని సూచించారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సిద్ధనీ చేయాలని మంత్రి సీతక్క చెప్పారు. అంగన్వాడీ సేవలపై చిన్నారుల తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని అన్నారు. ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడి కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికంలో ఉన్నందున బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి లోకేశ్‌కుమార్, డైరక్టర్ డా.సృజన పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ త్రైమాసిక ఫలితాల ప్రకటన

## రూ.6,806 కోట్ల ఏకీకృత నికర లాభాల ఆర్జన

**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**

ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రూ.6,806 కోట్ల ఏకీకృత నికర లాభాలను అర్జించింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన రూ.6,106 కోట్లతో పోలిస్తే 11.46 శాతం వృద్ధి చెందింది. అదే సమయంలో కంపెనీ ఆదాయం 7.58 శాతం పెరిగి రూ.41,764 కోట్లకు చేరిందని కంపెనీ తన రెగ్యులేటరీ ÷ల్గ÷లింగ్‌లో పేర్కొంది. గతేడాది డిసెంబర్ ముగిసే సమయానికి కంపెనీ ఆదాయం రూ.38,821 కోట్లుగా ఉంది. ఫలితాల నేపథ్యంలో భవిష్యత్ ఆదాయ వృద్ధి అంచనాలను సైతం ఇన్ఫోసిస్ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి 4.5–5 శాతంగా నమోదు కావొచ్చని పేర్కొంది. ' బలహీనమైన త్రైమాసికంలో బలమైన రాబడి నమోదు చేశాం. మా వ్యూహాత్మక చర్యల విజయానికి ఇది ప్రతిబింబం. ఏఐ సామర్థ్యాలను బలోపేతం చేస్తూనే ఉన్నాం. ముఖ్యంగా జెనరేటీవ్ ఏఐ పై దృష్టి సారించాం. ఇదే మా క్లయింట్ పెరుగుదలకు నిదర్శనం' అని ఇన్ఫోసిస్ సీఈఓ, ఎండీ సలీల్ పరేఖ్ అన్నారు. డిసెంబర్ త్రైమాసికంలో కొత్తగా 5,591 మందిని నియమించుకున్నట్లు తెలిపారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 3,23,379కి చేరిందని పేర్కొన్నారు. ఫలితాల నేపథ్యంలో ఇన్ఫీ షేరు ఎన్ఎస్ఈలో 1.52 శాతం క్షీణించి రూ.1920.05 వద్ద ముగిసింది.

# నీట్ యూజి పరీక్షలపై కీలక నిర్ణయం

## ఒకే రోజు.. ఒకే షిప్టులో పరీక్షల నిర్వహణ

## పెన్–పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటన

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్–పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ – అః÷ు)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది.

# ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాలు మృగ్యం

## మంత్రి నాదెండ్ల ఆకస్మిక తనిఖీలో బట్టబయలు

**ఏలూరు, అక్షిత ప్రతినిధి :**

ఏలూరు ఆస్పత్రిలో సౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి. రోగులు ఇక్కట్లు పడుతున్నా పట్టింపు లేదు. తాజాగా మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేయగా, ఇదే విసయం బయటపడింది. మంత్రి అక్కడి రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో సౌకర్యాలు, సేవలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య కళాశాల స్థాయిలో సౌకర్యాలు లేవని అసహనం వ్యక్తం చేశారు. రోగులను తీసుకెళ్లేందుకు వీల్‌ఛైర్లు కూడా లేకపోవడం దారుణమన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. శౌచాలయాల నిర్వహణ దారుణంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో చేపట్టిన అభివృద్ధి పనులను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని.. లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గం


## మండలి ప్రతిపక్ష నేత మధుసుదనాచారి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గమని మండలి ప్రతిపక్ష నేత మధుసుదనాచారి అన్నారు. ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా న్యాయం, ధర్మం బీఆర్ఎస్ పక్షాన ఉందని పేర్కొన్నారు. తప్పుడు కేసులతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.కాగా, బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల జులుంపై బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, ప్లలె రవికుమార్ మండిపడ్డారు. ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మాపై పోలీసులు ప్రవర్తించిన తీరు సరిగా లేదన్నారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతుంటే అక్రమ అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. పోలీసులు తమ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. అలాగే బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈడీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతుండగా అదుపులోకి తీసుకున్నారు. ఈడీ కార్యాలయం వద్ద అరెస్టు చేసిన పలువురు బీఆర్ఎస్ నేతలను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ప్రతి నిరుపేదకు లబ్ధి చేకూరాలి



వార్త 3లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి


శుక్రవారం, 17 జనవరి 2025 పేజీలు : 8

# ఉత్సవాలకు సకల ఏర్పాట్లు చేపట్టాలి

**2 నుంచి శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు**

**అధికారులకు కలెక్టర్ ఆదేశం**

నల్గొండ జిల్లా,నార్కెట్ పల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.



వార్త 2లో



## హలో మాదిగ చలో హైదరాబాద్

వార్త 8లో



## మచ్చలేని వ్యక్తిత్వం జైపాల్ రెడ్డిది

వార్త 8లో

## సిఎంఆర్ అలక్ష్యం చేస్తే బ్లాక్ లిస్ట్

**అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



వార్త 2లో

## ఆదర్శ రాజకీయాలకు ప్రతిరూపం పుచ్చలపల్లి సుందరయ్య

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

శోభనాద్రిపురం గ్రామంలో సుందరయ్య విగ్రహావిష్కరణ

2లో





## పక్కాగా వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలన

వార్త 8లో

# ఉత్సవాలకు సకల ఏర్పాట్లు చేపట్టాలి

## 2 నుంచి శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## అధికారులకు కలెక్టర్ ఆదేశం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా,నార్కెట్ పల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఛాంబర్ లో ఈ సంవత్సరం నిర్వహిం చనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్వామివారి బ్రహ్మోత్స వాలు ఫిబ్రవరి 2 న ప్రారంభమై, ఫిబ్రవరి 9న ముగుస్తాయని, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న నల్గొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవం తో ప్రారంభమవుతాయని, ఫిబ్రవరి 4న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 5 న స్వామి వారి శేష వాహన సేవ, ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు, 7న దీపోత్సవ సేవ, శేష వాహన సేవ, 8 న మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల వారీగా సమీక్షిస్తూ......రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం బ్యారికేడింగ్ తో క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించే అన్ని రోజులు పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని, భక్తులు క్యూలైన్లలో వచ్చి స్వామివారిని దర్శించుకునే విధంగా నియంత్రించాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు ఇన్చార్జి డిఎస్పి బి. రమేష్ స్పందిస్తూ ఈ విడత స్వామి వారి బ్రహ్మోత్సవాల భద్రత కోసం ప్రతిరోజు మూడు విడతలుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకుగాను, 900 మంది పోలీసులు సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు.

పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ఎలాంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను చెరువుగట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బందిని , అలాగే అవసరమైతే నార్కెట్పల్లి మండలం సిబ్బందిని విధులకు నియమించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. చెరువుగట్టు పైకి వచ్చే పంచాయతీ రోడ్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో తాగునీటిని ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం చెరువుగట్టుపై 33 కెవి జనరేటర్లు రెండు ఉన్నాయని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలుపగా, సరిపోయినంత విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ బ్రహ్మోత్సవాలు నిర్వహించే రోజులలో రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ట్రాన్స్ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే 33 కెవి జనరేటర్లను సైతం సిద్ధం చేసుకోవాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారితో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు క్యూలైన్లలో వెళ్లి స్వామి వారిని దర్శించుకునే విధంగా టికెట్ కౌంటర్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకుగాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో చెరువుగట్టు వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నార్కెట్పల్లి, అక్కనపల్లి పి హెచ్ సి సిబ్బందిని చెరువుగట్టు వద్ద విదులలో నియమించాలని ఆదేశించారు .బ్రహ్మోత్సవాల సమయంలో మద్యం నియంత్రించాల్సిందిగా ఎక్సైజ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు.బ్రహ్మోత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు రెవెన్యూ అదనపు కలెక్టర్ ను పరివేక్షణ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే నల్గొండ ఆర్డీవో బ్రహ్మోత్సవాల ఇన్చార్జి బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఈ సంవత్సరపు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం జిల్లా యంత్రాంగానికి అందిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు తాను అక్కడే ఉండి పర్యవేక్షిస్తానని చెప్పారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, దేవాలయ అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్, టికెట్ కౌంటర్లు, బ్యారి కేడింగ్, పోలీస్ భద్రత తదితర అన్ని అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా చెరువుగట్టు కింద ఏర్పాటు చేసే షాపులు రోడ్లపైకి రాకుండా పోలీసు అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.

అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డి.ఎస్.పి జీ. రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే. భాస్కర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్, జిల్లా అధికారులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సిఎంఆర్ అలక్ష్యం చేస్తే బ్లాక్ లిస్ట్

## అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ను సకాలంలో చెల్లించడంలో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అలాంటి మిల్లులను బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. గురువారం అయన తన చాంబరాలి రైస్ మిల్లర్లతో 2024 -25 ఖరీఫ్ ,రబీ సీఎంఆర్ పై సమీక్షించారు. రబీ సీఎంఆర్ ను ఈనెల 25 లోగా నూటికి నూరు శాతం చెల్లించాలని చెప్పారు. మిల్లర్లకు రబీలో 3 లక్షల 26 వేల 99 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగిందని, ఇందుకుగాను మిల్లర్లు 2 లక్షల 21 వేల 747 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 లక్షల 1892 మెట్రిక్ టన్నులు మాత్రమే చెల్లించారని, తక్కిన 19856 మెట్రిక్ టన్నులను ఈనెల 25 లోపు చెల్లించాలని ఆదేశించారు. జిల్లాలో రబి సి ఎం ఆర్ మొత్తం 91 శాతాన్ని చెల్లించడం జరిగిందని తెలిపారు. 2024-25 ఖరీఫ్ సీఎంఆర్ రైస్ మిల్లర్లు అందరూ నిర్దేశించిన సమయంలో గా చెల్లించాలని ఆయన ఆదేశించారు. సీఎంఆర్ చెల్లింపులో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అలాంటి మిల్లులను బ్లాక్లిస్టులో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు, హాజరయ్యారు.

# ఆదర్శ రాజకీయాలకు ప్రతిరూపం పుచ్చలపల్లి సుందరయ్య

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

## శోభనాద్రి పురం గ్రామంలో సుందరయ్య విగ్రహావిష్కరణ

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య గారి జీవితం నేటి రాజకీయాలకు చుక్కాని లాంటిదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు శోభనాద్రిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య విగ్రహవిష్కరణ కామ్రేడ్ కొండకింది శ్రీనివాస్ రెడ్డి స్మారక భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శోభనాద్రిపురం గ్రామంలో సిపిఎం కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు జిల్లా నాయకత్వానికి స్వాగతం పలకడం జరిగింది. కళాకారుల ఆటపాటలతో ఉత్సాహపూరితంగా ప్రారంభమైన బహిరంగ సభలో తమ్మినేని మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం స్వచ్ఛమైన కమ్యూనిస్టు విలువలను ఆచరించి భవిష్యత్ తరాలకు అందించిన వాడు ఉత్తమ పార్లమెంటేరియన్ గా, తెలంగాణ సాయుధ సాయుధ పోరాటానికి సారధిగా, చిన్నతనంలో దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి తన జీవితాన్నే పేదలకు అంకితం చేసినవాడు సుందరయ్య అలాంటి నాయకుడి విగ్రహాన్ని గ్రామంలో నెలకొల్పి భవిష్యత్ తరాలకు వారి స్ఫూర్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు.

కమ్యూనిస్టు పోరాటాల కేంద్రం శోభనాద్రిపురం

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

గత కాలం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు పోరాట కేంద్రంగా శోభనాద్రిపురం ఉన్నదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధులు కొండకింది శ్రీనివాసరెడ్డి స్మారక కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ సుందరయ్య గతంలో గ్రామంలో ఉమ్మడి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారని నాటి నుండి నేటి వరకు పెత్తందారుల అధిపత్యాన్ని సహించకుండా అనేక కూలి,రైతు పోరాటాలు చేస్తూ ముందుకు పోతున్నారని వారి పోరాట స్ఫూర్తిని కొనసాగించేందుకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుమేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మాటూరు బాలరాజు కల్లూరి మల్లేశం,బూరుగు కృష్ణారెడ్డి,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ పబ్బతి లింగయ్య, జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొడిగె బసవ పున్నయ్య,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గురి అంజయ్య,మాజీ ఉప సర్పంచ్ ఎండి రషీద్,నాయకులు జంపాల అండాలు,బొడిగే రజిత, కొమ్ము అంజమ్మ, సంగి లింగ స్వామి, కొమ్ము అంజయ్య,ఎర్ర సాయిలు, పాలకూరి నరసింహ,లతీఫ్ బొడిగె సుదర్శన్,జంగిలి కుమార్, ముక్కామల మల్లేశం, ఇర్వి రవి, బీమ్పాక ప్రశాంత్, వడ్లకొండ రమేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి నిరు పేదకు లబ్ధి చేకూరాలి

## రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ దామోదర రాజనర్సింహ



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా ప్రతి నిరు పేదకు లబ్ధి చేకూరేలా ఎంపిక జరగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ప్రత్యేక అధికారి రవి, జిల్లా శాసనసభ్యులు యేన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, వాకిటి శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, కూచుకుల్ల రాజేష్, మేఘా రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డితో కలిసి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు విజయేందిర బోయి,, బదావత్ సంతోష్, ఆదర్ష్ సురభి,బి.ఎం. సంతోష్, ఆయా జిల్లాల ఆదనవు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగాఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణకు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు. పథకాల అమలులో భాగంగా నిర్వహించే గ్రామ సభలలో ఎమ్మెల్యేలు, ఇందిరమ్మ కమిటీలను బాగస్వాములను చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రచార లోప%శీ%, సమన్వయం లోప%శీ% ఉండకూడదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పథకాలను అమలు చేయాలన్నారు. కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో జరిగే గ్రామ సభల్లో తాను, సహచర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా రెండు, మూడు గ్రామాలలో పాల్గొంటామని ఆయన తెలిపారు. ఐదు రోజుల కార్యక్రమ సమాచారం నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యే లకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఉన్న వారికి పథకాల వర్తింపుపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో నాలుగైదు గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు పాల్గొంటే అవగాహన వస్తుందన్నారు. గ్రామ సభల్లో ఎమ్మెల్యేలు పాల్గొనడం ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి విన్నవించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే గ్రామాల వారిగా ఎంత మంది లబ్ధిదారులు, ఎన్ని నిధులు మంజూరు అయ్యాయో గణంకాలతో కూడిన సమాచారం ఎమ్మెల్యేలకు ఇస్తే ఆయా గ్రామాల్లో వాళ్ళు పర్యటించిన సమయంలో ఆయా గ్రామాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిధులు ప్రభుత్వం ఎన్ని కేటాయించింది అని ప్రజలకు చెప్పే ఆస్కారం ఉంటుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నాలుగు పథకాల అమలు లోపాలు లేకుండా పకడ్బందీగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారులబ్దిదారుల ఎంపికకు క్షేత్ర పరిశీలన, గ్రామ సభలు, నిర్వహణ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన నియమాల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన కొనసాగాలని, అర్హులు మిస్ కావొద్దన్నారు. ఆన్ లైన్ లో టిక్ చేయకపోవడం వల్ల అర్హులు కాకుండా పోతున్నారని ఆయన చెప్పారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో నిశితంగా సర్వే చేయాలని సూచించారు. గూగుల్ మ్యాపింగ్ ద్వారా సర్వే చేస్తున్నారా లేదా అని మంత్రి ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏమి చేయ వద్దని తెలిపారు. కొత్త పథకాల అమలులో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని చిన్నంబావి మండలంలోని ఓ గ్రామంలో రేషన్ కార్డుల దరకాస్తులలో వ్యత్యాసం వచ్చిందని మంత్రి ఉదహరిస్తూ చెప్పారు. నాలుగు పథకాలలో ఎక్కడా కూడా ల్యాప్స్ లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో సభలు పెట్టేముందు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. గ్రామాల్లో ఒక రోజు ముందే టామ్ టామ్ వేయించి గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీలను, గ్రామైక్య మహిళా సంఘాలను భాగస్వాములు చేయాలని సూచించారు. అంతకు ముందు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతు ఆత్మీయ భరోసా ఒక గొప్ప పథక%శీ% అని తెలిపారు. ఆ పథకం వర్తించని వారు నిరాశ చెందకుండా వారిని ఉపాధి పనికి వెళ్లాలని సూచించి, మరోసారి దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం గురించి ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. అలాగే సొంత స్థలం లేని వారికి మలి దఫా లో ఇళ్ళు వస్తాయని జాగా లేని నిరుపేదలకు సర్ది చెప్పాలన్నారు. కొత్త పథకాల అమలులో అర్హుల ఎంపిక సమర్థవంతంగా జరగాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కోరారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారికి కూడా ప్రభుత్వ పథకాల వర్తింపులో అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిగిన చోటే స్క్రూటినీ కూడా అక్కడే చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. ఇండ్లు ఉన్నవారిని అర్హుల



జాబితా నుంచి వెంటనే తొలగించాలన్నారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో ఉన్న పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని, అక్కడి ప్రభుత్వం తో చర్చించి జూరాలకు 5 టీఎంసీల నీటిని వదిలేలా చూడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ను కోరారు. జర్నలిస్టులు కూడా ఇందిరమ్మ ఇండ్లను అడుగుతున్నారని ఒకసారి పరిశీలించాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచు కుళ్ళ రాజేష్ రెడ్డి కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో టెక్నికల్, ప్రాక్టికల్ సమస్యలు తలెత్తుతున్నాయని, క్షేత్రస్థాయిలో ఫిల్టర్ చేసిన జాబితాను గ్రామ సభలో పెట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కోరారు. ఎస్సి నియోజకవర్గంలో ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంత్రులను కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**చేర్యాల జనవరి 16 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం చిట్యాల గ్రామంలోని ఫీల్డ్ అసిస్టెంట్ వారి తండ్రి మల్కనీ మల్లయ్య మరణించినందు న, గురువారం సామాజిక కార్యకర్త జానకి స్వామి మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# నాలుగు పథకాలు ఇంటింటి సర్వే



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు పథకాల దరఖాస్తులు గురువారం ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన ఎంపిడివో ఏం డి.మోసిన్ బిన్ అహ్మద్, సందర్శించి జిల్లా కలెక్టర్ ఆదేశాలు, సూచనల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలన చెయ్యాలని సంబంధిత పరిశీలాన సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.శ్రీనివాస్,ఆర్ ఐ.శ్యామ్ సుందర్,ఏఈఓ ఆర్.నరేష్,సంబంధిత పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు.

# వైద్య ఖర్చులకు పదివేల రూపాయలు సహాయం చేసిన పారుపాటి శ్రీనివాసరెడ్డి

రాయపర్తి అక్షిత ప్రతినిధి

ఊపిరితిత్తులు కిడ్నీ మరియు గుండే సంబంధిత వ్యాధితో చావు బతుకుల మధ్య శ్రీచక్ర హాస్పిటల్ హనుమకొండ నందు వెంటిలేటర్ పైన చికిత్స పొందుతున్న జలగం అన్వేష్ చికిత్స నిమిత్తం వారి కుటుంబ సభ్యులు జలగం లావణ్య రవి దంపతులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలమేరకు పదివేల రూపాయలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆస్పత్రిలో అందించారు. ఈ సందర్భంగా అన్వేష్ తల్లిదండ్రులు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





# మండల అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంది

## బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్.



**కమలాపూర్ ,జనవరి 16, అక్షిత ప్రతినిధి,**

కమలాపూర్ మండల కేంద్రంలోని గురువారం రోజున స్థానిక మండల కేంద్రము లో విలేకరుల సమావేశంలో బారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ మండలం లోని వివిధ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని శ్రీనివాస్ అన్నారు.... .గతంలో స్థానిక ఎంఎల్ఏ మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ప్రత్యేక శ్రద్ద తోనే మండల అభివృద్ధి జరిగిందని,ఇందులో ఎలాంటి సందేహం లేదని అలాగే ఇప్పుడు స్థానిక ఎంపి కేంద్ర మంత్రి అయినా బండి సంజయ్ కుమార్ ఇవాళ మండల అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా రాజీ పడకుండా ఈటెల రాజేందర్ అన్న అభివృద్ధికి కొన సాగింపుగా మండలం లో పలు అభివృద్ధి పనులకు గాను 1.17 ఒక కోటి 17లక్షల రూపాయలు కేటాిస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా ఇంకా పలుగ్రామాల్లో ఉన్న సమస్యల గురించి అభివృద్ధి పనుల కోసం ప్రధిపాదనలు పంపితే మరో 85 లక్షలు కేటాయిస్తానని ఇవే కాకుండా ఉప్పల పల్లె నుంచి కందుగుల %ంఆ% కాలని వరకు బి టీ రోడ్డు కు 2.20 రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయలు కేటాయిస్తాననీ హామి ఇచ్చరన్నారు..గతం లో పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉప్పల్ ను మండలం చేస్తానని ప్రజలను మోసం చేశారని బి ఆర్ ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా అలవి కానీ హామిలిస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఇలాంటి పార్టీ లకు రాబోయే స్థానిక ఎన్నికల లో బుద్ధి చెప్పాలని వారన్నారు... ఈ సమావేశంలో బిజేపీ సీనియర్ నాయకులు బండి కోటేశ్వర భోగి భిక్షపతి భూపతి ప్రవీణ్ పుస్కూరి రాంబాబు %ఎం% రాజ్ మహ్మద్ జెట్టి సారంగా పాని చిట్టి సుందరయ్య మీడిపెల్లి రాజు పబ్బు శుభాష్ మారపెల్లి రాజు చేరాల రాంబాబు ..గుర్రం సురేష్ ఎగ్గోజు శ్రీనివాస్ చోటే మియా నాగవల్లి శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు......

# కుంభమేళాలో శ్రీవారికి నిత్యపూజలు

## దశాశ్వమేధ ఘాట్ వద్ద తిరుమంజనం

**తిరుమల, అక్షిత న్యూస్ :**

ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన మహా కుంభ మేళాలో ప్రయాగ్ రాజ్ లోని దశాశ్వమేధ ఘాట్ వద్ద గురువారం స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని తితిదే ఘనంగా నిర్వహించింది. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం శ్రీదేవి,



భూదేవి సమేత శ్రీ శ్రీనివాసస్వామివారికి స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని పవిత్ర గంగా నది ఒడ్డున కన్నుల పండువగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో నిర్వహించిన స్నపన తిరుమంజనం స్థానిక భక్తులను భక్తి పారవశ్యానికి లోను చేసింది. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పురుష సూక్తం, నారాయణ సూక్తం, మొదలైన పంచ సూక్తాలను అర్చకులు వల్లించారు. అభిషేకానంతరం తులసి మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించారు. సహస్రధారాపాత్రతో అభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదనంతరం శ్రీ చక్రతాళ్వార్‌నుమంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ గంగా నదిలోకి తీసుకువెళ్లారు. అక్కడ శ్రీ చక్రతాళ్వార్ కు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి చక్రస్నాన మహోత్సవాన్ని నిర్వహించారు.



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే సామేల్



**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. ఈ సందర్భంగా గురువారం కట్టంగూరు మండలం ఐటిపాముల నుండి శాలిగౌరారం మండలంలోని వల్లాల ,పెర్క కొండరాం వరకు లిఫ్ట్ ఇరిగేషన్ ను 100 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పైపులైను ను వల్లాల గ్రామ శివారులో పరిశీలించారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ తో వల్లాల గ్రామంలో 1529 ఎకరాలు, పెర్క కొండారంలో 800 ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు.కాలువల ద్వారా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తున్నట్లు తెలిపారు.నాలుగు, ఐదు నెలలు ఈ పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.వీటితో పాటు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో కాలువల ద్వారా అమ్మనబోలు,ఎన్.జి కొత్తపల్లి నుండి శాలిగౌరారం ప్రాజెక్టులోకి కూడా నీరు తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఉమ్మడి జిల్లాలో ఎక్కడలేని విధంగా ప్రాజెక్టు ద్వారా కాల్వలతో నీరు వ్యవసాయ భూములకు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, డీఈ శ్రీనివాస్, ఎఇ రాజశేఖర్ రెడ్డి, శాలిగౌరారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమరం రెడ్డి, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్.కె ఇంతియాజ్, భూపతి మంగమ్మ వెంకన్న, బొమ్మగాని రవి,వేముల గోపీనాథ్, గుండ్లపల్లి సైదులు, తోటకూరి పరుశరాములు, దేవరకొండ జయరాజ్,లింగయ్య, ఐలయ్య, మంగదుడ్ల శ్రీనివాస్,మాధగోని అంజయ్య, లోకసాని రంగారెడ్డి, నూక కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా లబ్దిదారుల ఎంపికకు 5 టీంల పరిశీలన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్న రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని అన్నారం, జప్తివీరప్పగూడ ఆలగడప, హైదలాపురం తడకమల్ల, తక్కెళ్ళపహాడ్, గూడూరు, కిష్టాపురం, నంది పహాడ్ గ్రామాల్లో సాగు భూమి వివరాలు సేకరించి సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలు రెవిన్యూ శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో 5 బృందాలుగా ఏర్పాటు చేసుకొని రైతు భరోసా సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగా ఏఈఓలు ఎండీ.షఫీ రమ్య, అఫ్రీన్, గోపి, రమేష్, ఆర్ఐలు టీ.రామకృష్ణ సత్యనారాయణ, మృదుల నిర్వహించగా మిర్యాలగూడ మండల తహసీల్దార్ ఎన్.హరిబాబు, మండల స్పెషల్ ఆఫీసర్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్, మండల వ్యవసాయ అధికారి డి.సైదానాయక్ పర్యవేక్షించారు.



# పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవాలయ నూతన కమిటి చైర్మన్ గా పోలేబోయిన నర్సయ్య యాదవ్, వైస్ చైర్మన్ గా పోలేబోయిన నరేష్ పిల్లే,కమిటీ సభ్యులుగాకుర్రసైదులు,వీరబోయిన సైదులు, సిరిపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్యలు,దేవాలయం వద్ద దేవాదాయ శాఖ అధికారులచే నూతన కమిటీని గురువారం నాడు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అని ఆయన కొనియాడారు ఈ యొక్క జాతరకు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి సహకారంతో జాతర ఏర్పాట్లకు ఎక్కువ నిధులు సమకూర్చాలని మరియుఉమ్మడి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కూడా కోరనున్నట్లుగా తెలిపారు ఈ యొక్క జాతరకు సుమారు 30 నుండి 40 లక్షల మంది హాజరవుతారని వివిధ రాష్ట్రాల నుండి కూడా భక్తులు హాజరవుతారు ఆయన తెలిపారు నూతన కార్యవర్గాన్ని శుభాకాంక్షలు తెలియజేశాడు ఈ యొక్క కార్యక్రమంలో పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చెక్కిలం రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్ మరియుపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలి



**చేర్యాల జనవరి 16 అక్షిత ప్రతినిధి:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం చేర్యాల ఎస్ఐ నిరేష్, పోలీస్ సిబ్బందితో కలిసి మద్దూర్ ఎక్స్ రోడ్ ముస్త్యాల మెయిన్ రోడ్ వద్ద వాహనదారులకు ప్రయాణికులకు ప్రజలకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని, మద్యం సేవించి నడపవద్దని అన్నారు.వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో పని చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రజలకు వేగవంతంగా సేవలు అందించాలి**

**-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**-వేంనూరు మండలంలో తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజల పట్ల సేవా దృక్పథంతో పని చేసి ప్రభుత్వ వైద్య సేవల పట్ల విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం వేంసూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో డ్రగ్స్ (మందుల)నిల్వల సద్వినియోగం గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు ఆసుపత్రి నిర్వహణ మొదలగు వివిధ అంశాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన రెస్పాన్స్ అయ్యే విధానం మరింత మెరుగ్గా ఉండాలని మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి ఎన్ని సాధారణ సిజేరియన్ ఆపరేషన్లను చేసింది అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఈ దిశగా మొదటి నుండే గర్భిణిలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని ప్రసవం దగ్గరికి వచ్చిన గర్భిణీ మహిళను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. మందుల వివరాలు ఎప్పటి కప్పుడు అప్డేట్ చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా మందుల కొరత ఉండటానికి వీల్లేదని అన్నారు.ల్యాబరేటరీ పరిశీలించి ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ లో పరీక్షలకు కావాల్సిన పరికరాలు మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.టేలీమానస్ నిర్వహణ గురించి ఆసుపత్రిలో సౌకర్యాలు సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది పని తీరుపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయని పద్ధతి మార్చుకోకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల సహించమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు నిర్ణీత కాలంలోగా అందజేయాలని, ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదులు వస్తే సహించేది లేదని, కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా వేంసూరు మండల తహసీల్దార్ ఎంఏ రాజు వైద్యాధికారులు డా. కె. ఇందు ప్రియాంక డా. కె. శ్రీవిద్య డా. హసీనా సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# జనార్ధన్ శర్మ జర్నలిజానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

దివంగత నందిభట్ల జనార్ధన్ శర్మ జర్నలిజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపులోని ప్రెస్ క్లబ్ లో శర్మ సార్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం గురువారం జరిగింది. శర్మ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ మిత్రుడు సహచరుడు శర్మ భౌతికంగా మనమధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ విప్లవోద్యమంలో కలిసి పనిచేసిన కాలం నాటి నుంచి జర్నలిజం లో సేవలు అందించిన చివరి రోజుల వరకు తనతో విడదీయరాని అనుబంధం ఉందని, తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిజాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి గొప్ప మానవతావాదిగా నిలిచారని అన్నారు. జర్నలిజంలో ఎందరికో అక్షర జ్ఞానం అందించిన మహనీయుడని పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర నాయకులుగా అందరికీ తలలో నాలుకగా ఉండి ఎనలేని సేవలు అందించిన ఆదర్శనీయుడని, ఆయన స్ఫూర్తిని జర్నలిస్టులు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి.అస్లాం, దాస్ యం, కలిమెల నాగయ్య, నాజీం, చిట్యాల శ్రీనివాసరావు, అన్నెబోయిన మట్టయ్య, అల్లుబెల్లి మనోజ్ కుమార్, గుండెపూరి వెంకటేశ్వర్లు, నామిరెడ్డి నరేందర్ రెడ్డి, అయూబ్, భువనగిరి అశోక్, పుప్పాల యాదగిరి, అమరారపు తిరుమలేష్, మంద సైదులు, కందుల రాంప్రసాద్, జంగా లక్ష్మణ్ యాదవ్, బొంగరాల మట్టయ్య, అల్లుబెల్లి వెంకట్, శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా వేణుగోపాల్ రెడ్డి, మహేష్, పాపులర్ వెంకన్న, గద్దల జయరాజ్, నాగరాజు, శివ, వేణుప్రసాద్, సైదయ్య, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ, తెలంగాణ ఉద్యమ నాయకులు పోస్టల్ రామయ్య, అంబటి నాగయ్య, దేగ విటి, బెల్లంకొండ హరి, హనుమయ్య పాల్గొన్నారు.



# సాగు చేయని భూములని జాగ్రత్తగా గుర్తించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామం లో గురువారం జరుగుతున్న సేద్యం చేయని భూముల సర్వే ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు.సాగు చేయని భూముల గుర్తింపు విషయం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు.సాగు చేయని భూములని గుర్తించి అట్టి పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. అనంతరం హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఆర్ డి ఓ శ్రీనివాస్ లు తో కలిసి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని,ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారుల గుర్తింపు ని క్షేత్ర స్థాయి పర్యటనలో అర్బన్ లో మున్సిపల్ కమిషనర్, రూరల్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిటీడెంట్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు



**హుజూర్ నగర్,అక్షిత ప్రతి నిధి :**

హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామ ప్రజలు సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా పిల్లాపాపలతోటి కుటుంబ సమేతంగా కోలాటం, ఆటపాటలతో సంతోషంగా జరుపుకున్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి నిజాముద్దీన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చలమల రాఘవయ్య ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హుజూర్ నగర్ సిఐ చలమంద రాజు,ఎస్ఐ ముత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఒకే దగ్గర కలసి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు శీలం చిరంజీవి, మాజీ ఎంపీటీసీ మర్రి లచ్చువమ్మ, కట్ట గోపాలరావు, నాగమళ్ళ వీరబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు యువతి,యువకులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్ దొంగల అరెస్ట్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎపి రాష్ట్రం, మిర్యాలగూడ పట్టణం పరిధిలో మోటార్ సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న శీలం నాగరాజు, వాటిని కొన్న మునుకుంట్ల కృష్ణాలను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషన్లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు వాహన తనిఖీ చేస్తుండగా శీలం నాగరాజు అనే అతను నంబర్ ప్లేట్ లేని బుల్లెట్ బైక్ పై వస్తుండగా ఆ బైక్ టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో దొంగిలించ బడినదని గుర్తించి స్టేషన్ కు తీసుకు వచ్చి విచారించగా అతను గత రెండేళ్లుగా ఎపిలోని నరసరావుపేట, వినుకొండ అదేవిధంగా మిర్యాలగూడలలో రాత్రి సమయంలో పార్కు చేసి ఉన్నా 5 మోటార్ సైకిళ్లను చోరీ చేశారన్నారు. వాటిని మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీలో నివాసముంటున్న మునుకుంట్ల కృష్ణకు తక్కువ ధరకు విక్రయించాడని ఆయన తెలిపారు. అతని నుండి సుమారు రూ.6 లక్షల విలువైన 4 పల్సర్ మోటార్ సైకిల్స్, ఒక బుల్లెట్ బైక్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. చోరీ చేసిన నాగరాజు ఎపి రాష్ట్రం పల్నాడు జిల్లా రెంటచింతల మండల%శీ% పాల్వాయి జంక్షన్ కు చెందిన వాడు, కొనుగోలు చేసిన కృష్ణ మిర్యాలగూడ పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన డిసిఎం డ్రైవర్. కేసును సిఐ పి. నాగార్జున ఆధ్వర్యంలో ఎస్ఐలు హరీష్ రెడ్డి, బి. రాంబాబు, ఎఎస్ఐ పి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ పి. బాలకృష్ణ, కె. కళ్యాణ్, హెూంగార్డు సాయిరెడ్డిలను డిఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలళల్ పవార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని భవిషత్ లో యువత ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్, సలహాదారులు గుండు లక్ష్మీ



నారాయణ, జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ లావురి వాసు సూర్యాపేట పట్టణ అధ్యక్షులు సిలోజు గౌతమ్, హుజునగర్ పట్టణ అధ్యక్షులుఉదయ్,తదితరలు పాల్గొన్నారు.

# ఘనంగా తలకొండపల్లి మండలంలో మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

తలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి. అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఏ.భగవాన్ రెడ్డి పిసిసి కిసాన్ సెల్ కార్యదర్శి డి.మోహన్ రెడ్డి, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఏం సి డైరెక్టర్ ఎండి అజీమ్, చెబ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మాజీ ఎంపిటిసిలు రాములు, యాదయ్య నాయకులు కండే ఓంకారం, జనార్ధన్ రెడ్డి, పబ్బతి వెంకటయ్య, శుభవథ్ రాజేందర్ నాయక్, తుమ్మ నరసింహ, బోల్ల యాదగిరి, గణేష్, సురేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్, తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్









**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి :**

శంషాబాద్ మండల పరిధిలో లోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ వారి కుటుంబ సభ్యులతో గురువారం రోజు ఉదయం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను మైలార్ దేవ్ పల్లి లోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పెద్దగోల్కొండ గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సిసి రోడ్డు కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ స్పందిస్తూ తప్పకుండా గ్రామానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు ప్రత్యేక నిధులు కేటాయిస్తాని హామీ ఇచ్చినందుకు ఆనేగౌనీ శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆనేగౌని శ్రీధర్ గౌడ్, డి.బిక్షపతి,శ్రీనివాస్,అరుణ్ గౌడ్,నజీర్ ఖాన్,రాజేందర్,ఆరిఫ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక పరిశీలించిన సబ్ కలెక్టర్ అమిత్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని ఆలగడప, అన్నారం గ్రామాల్లో రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందే రైతుల భూములు, పంట పొలాల



ఆయా గ్రామాల్లో టీంల పరిశీలనను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ గురువారం పరిశీలించారు. ఆలగడప గ్రామపంచాయతీ పరిధిలోని వ్యవసాయేతర భూముల(నాలా)ను గుర్తించగా వాటికి లబ్ధి కలగకుండా తొలగించాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. పకడ్బందీగా పరిశీలన చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎఆర్ఐ ఠాకూర్ రామకృష్ణ, ఎఇఓ ఎండీ.షఫీ, జూనియర్ అసిస్టెంట్ మృదుల, శంకర్, ఎఇఓ ఆఫ్రీన్ ఉన్నారు.



# శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయ హుండీ లెక్కింపు



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

గురువారము నాడు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపునుచేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి. 33 రోజుల హుండీ ఆదాయం ఈ క్రింది విధంగాసమకూరినది లు. మిశ్రమబంగారం134గ్రా. మిశ్రమవెండి 9కి 300గ్రా. విదేశీ కరెన్సీ 26 నోట్స్. మిశ్రమ బియ్యం 10 క్వింటాలు. హుండీ లెక్కింపు లో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సమితి సభ్యులుపాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కే రామాంజనేయులు, సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ధర్మకర్తలు కొప్పురపు జయ ప్రకాష్ రెడ్డి,లింగంపల్లి శ్రీనివాస్,కాయిత మోహన్ రెడ్డి,వల్లాద్రి అంజి రెడ్డి, మామిడాల లక్ష్మి ,ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్ ,పర్యవేక్షకులు రాములు,సురేందర్ మరియు ఆలయ అర్చకులు సిబ్బంది. టీజీబీ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగలకు అండగా ఉంటానన్న సీఎం రేవంత్

## డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిల్లీ పర్యటన లో బాగంగా మాదిగల రిజర్వేషన్ వారు ఎదుర్కొంటున్న సమస్యల పైన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిగా ముందుకు సాగుతుందని న్యాయ పరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని వారిని కలిసిన నాయకులకు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఢిల్లీలోని ఇందిరా పర్యావరన్ భవన్లో తెలంగాణలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం గురించి కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి కొండ సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలవడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం వెంటనే జనాభా దామాషా ప్రకారం వర్గీకరణకు అనుకూలమని నిండు అసెంబ్లీ లో చెప్పి, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. కాని కొందరు బిజెపి నాయకులు , కొందరు బిజెపితో పొత్తు పెట్టుకున్న నాయకులు, కొందరు కనబడకుండా బీజేపీతో రాయబారాలు నడిపే నాయకులు, కొందరు బీజేపీ మనువాద తొత్తులు వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ పార్టీ పైన, రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాదిగ తీవ్రంగా హెచ్చరించారు. మాదిగలకు అన్ని రకాలుగా తోడుంటానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా పోలిట్ బ్యూరో ఛైర్మెన్ కొమ్ముల బాబు తదితరులు పాల్గొన్నారు.



# హలో మాదిగ చలో హైదరాబాద్

**-మందకృష్ణ మాదిగ పిలుపు**

**-లక్ష దప్పులు వేయి గొంతుల పాటల సిడి ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ**




**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు.ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హసంగా గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు.ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న గిద్దే గళం గిద్దె రామ నర్సయ్య ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మెర అరవింద్ వినయ్ బలరాం దగ్గుపాటి రమా దేవి సినిమాటిక్ శ్యామ్ సినిమా డైరెక్టర్ సాయి సింగర్ అక్బర్ రచయిత కొమ్ము రవి టెక్నీకల్ టీమ్ వాసు కిరణ్ ప్రసాద్ శ్రావణ్ సందీప్ ముష్టికుంట్ల ప్రవీణ్ జాక్సన్ పలువురు జర్నలిస్టులు నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం జామ్లా తండా గ్రామపంచాయతీకి చెందిన బాణావత్ భోజ్యా నాయక్ హాస్పటల్లో చికిత్స పొందుతూ సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో భారీ నీటిపారుదల,పౌరసరపరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ 56,000 రూపాయల చెక్కు మఠంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య మంజు నాయక్,పిసిసి ప్రతినిధి భాస్కర్ నాయక్ తో కలసి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీం,మాజీ సర్పంచ్ లు భీముడు నాయక్,రామారావు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రామ్ నాయక్,సోపావట్ సుమన్ నాయక్,సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ బానోతు నాగు నాయక్,చెన్నై పాలెం మాజీ ఉప సర్పంచ్ బాలకృష్ణ,నాగు నాయక్, నాగు నాయక్, పాల్గొన్నారు



# మచ్చలేని వ్యక్తిత్వం జైపాల్ రెడ్డిది

**తెలంగాణ సాకారంలో జైపాల్ రెడ్డి ముఖ్య భూమిక**

**పాలమూరు జిల్లాకు జయపాల్ రెడ్డి పేరు పెట్టాలి**

**ఘనంగా జయపాల్ రెడ్డి జయంతి వేడుకలు**

**శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**జయంతి వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు**




**హైదరా బాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర, దేశ రాజకీయాల్లో మచ్చలేని వ్యక్తిగా ముందు వరుసలో కేంద్ర మాజీ మంత్రి ఎస్. జయపాల్ రెడ్డి నిలుస్తారని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో పివి మార్గ్ స్ఫూర్తి స్థల్ లో అధికారికంగా నిర్వహించిన మాజీ కేంద్ర మంత్రి ఎస్. జయపాల్ రెడ్డి 83 వ జయంతి వేడుకల్లో అయన పాల్గొని జయపాల్ రెడ్డి సమాధిపై పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులుగా, లోక్ సభ, రాజ్య సభ సభ్యులుగా అలాగే కేంద్ర మంత్రిగా చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని అన్నారు. తెలంగాణ సాధనలో భాగంగా పార్లమెంట్ లో ముఖ్య భూమిక పోషించారని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, మనోభావాలు కేంద్రానికి వివరించడంలో సఫలీకృతుడయ్యారని అలాగే అత్యుత్తమ పార్లమెంటరీయన్ గా జయపాల్ రెడ్డి చూపిన బాటలో నాయకులు నడవాలని అన్నారు. అదేవిదంగా ఆ మహానేత పాలమూరు జిల్లా వాసి కావడంతో పాలమూరు జిల్లాకు జయపాల్ రెడ్డి పేరు పెట్టాలని కోరారు. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు జయపాల్ రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ సమాకాలిన భారత రాజకీయాల్లో మొదటగా నిలిచే గొప్ప రాజనీతిజ్ఞుడు, ఉత్తమ పార్లమెంటరీయన్ మంచి విలవలు,నిజాయితీ గల గొప్ప రాజకీయ నాయకుడు మాజీ కేంద్ర మంత్రి ఎస్.జయపాల్ రెడ్డి అన్నారు.శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సహకారంలో జయపాల్ రెడ్డి ముఖ్య పాత్రను ప్రజలు ఎన్నడికి మరిచిపోరని చేపట్టిన పదవులకు వన్నె తెచ్చారాని గొప్ప పార్లమెంటరీయన్ అని అన్నారు. స్ఫూర్తి స్థల్ లో ఎస్. జయపాల్ రెడ్డి 83 వ జయంతి వేడుకల సందర్బంగా సమాధిపై పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. స్ఫూర్తి స్థల్ లో జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి గీతా రెడ్డి, కుటుంబ సభ్యులు, ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, వేం నరేందర్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ఎంఎల్ సిలు జీవన్ రెడ్డి, కోదండ రాం, ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్, శాసన సభ్యులు గడ్డం వివేక్, సుదర్శన్ రెడ్డి, నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి, యశస్విని, జైవీర్ రెడ్డి, కూనంనేని సాంబశివరావు,మందుల సామేలు,మాజీ మంత్రి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్ కుమార్, కెవిపి రామచంద్రయ్య, డిజిపి డాక్టర్ జితేందర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మెట్రో ఎండి ఎన్ వివిఎస్ రెడ్డి, నాయకులు జయపాల్ రెడ్డి తదితరులు జయంతి సందర్బంగా కుటుంబ సభ్యులు, వివిధ శాఖల అధికారులు జైపాల్ రెడ్డి సమాధిపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.

# పక్కగా వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలన

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలనను పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండలం ,వెలిమినేడులో వ్యవసాయ ,రెవెన్యూ అధికారుల బృందాలు నిర్వహిస్తున్న రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలనను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా పథకం కింద భూభారతి ద్వారా డౌన్లోడ్ చేసుకున్న భూముల వివరాలు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాటిస్తున్న నియమ, నిబంధనలను ఆమె వ్యవసాయ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక భూభారతిలోని జాబితా ద్వారా వెలిమినేడు గ్రామంలో గుర్తించిన వ్యవసాయేతర భూములైన నాలా లే-ఔట్లు, ఫ్యాక్టరీలు, ఇండ్లు, మైనింగ్, రాళ్లు రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములు, తదితర భూముల వివరాలను నమోదు చేస్తున్నది లేనిది పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఈ బాధ్యత మండల స్థాయిలో వ్యవసాయ , రెవిన్యూ అధికారులపై ఆధారపడి ఉందని ,వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితాను మరోసారి పరిశీలించి పక్కగా జాబితా రూపొందించాలని ఆమె ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిట్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించడమే కాకుండా, కార్యాలయానికి భూ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ధరణిలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ కృష్ణ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

